


వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States




సంపుటి : 23 | సంచిక : 245 | ది. 5-12-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వైసీపీ బాధితుల మొర

- పార్టీ కేంద్ర కార్యాలయంలో వినతులు స్వీకరించిన సీఎం... సమస్యల పరిష్కారానికి హామీ
- అన్నక్యాంటీన్ కు రూ.1 లక్ష విరాళం అందించిన వృద్ధురాలు బేబీ సరోజిని



**అమరావతి,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నేతల దుర్మార్గాలు, దురాగతాలపై బాధితులు ఒకొక్కరు వరుసగా బయటకు వస్తున్నారు. వైసీపీ నేతల అరాచకాలతో తమకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపించి, తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విన్నవించుకుంటున్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ముఖ్యమంత్రికి... తమపై వైసీపీ మూకలు దుర్మార్గంగా ఎలా దాడులు చేసింది, ఆస్తులు ఎలా దౌర్జన్యంగా స్వాధీనం చేసుకున్నారనే దానిని బాధితులు వివరించారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరగా, అన్యాయాలు, అక్రమాలపై విచారణకు హామీ ఇచ్చారు. అలాగే దివ్యాంగులు, వృద్ధుల నుంచి అర్జీలు తీసుకుని తక్షణ సాయంగా పలువురికి ముఖ్యమంత్రి ఆర్థిక సాయం అందించారు.

**ఎమ్మెల్సీ తలశిల రఘురాంపై ఫిర్యాదు :** అధికారాన్ని అడ్డంపెట్టుకుని వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం తమ తండ్రిపై అక్రమ కేసులు పెట్టి వేధించారని, నాటి సీఐ రవీంద్ర, ఏసీపీ హనుమంతురావుతో బెదిరించి రూ.10 కోట్ల విలువైన తమ ఆస్తులు రాయించుకున్నారని గొల్లపూడికి చెందిన కారెంపూడి అభిరామ్ సీఎంకు ఫిర్యాదు చేశారు. ఎంపీటీసీ ఎన్నికల్లో తన తండ్రి రవీంద్ర నామినేషన్ వేశారన్న అక్కసుతో లక్ష్యంగా చేసుకుని వేధించి కేసులు పెట్టి 73 రోజులు జైల్లో పెట్టారని వాపోయారు. తమ దగ్గర అప్పు తీసుకున్న వారిని తిరిగి ఇవ్వనివ్వకుండా అడ్డుకుని రూ.3.5 కోట్లు నష్టపోయేలా చేశారని, ఆర్థిక ఇబ్బందులతో తన తండ్రి గుండెపోటుతో మృతి చెందారని అభిరామ్ కన్నీటిపర్యంతమయ్యారు. తలశిల రఘురాంపై విచారణ చేయిస్తే ఇలాంటి దుర్మార్గాలు ఎన్నో బయటకు వస్తాయని చెప్పారు.

**శంకర్ నారాయణది అదే దారి :** వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న శంకర్ నారాయణ బెదిరించి మరీ తమ ఆస్తులను బలవంతంగా లాక్కున్నారని సత్యసాయిజిల్లా, పెనుకొండ మండలం, చంద్రగిరి గ్రామానికి చెందిన జి.మధు సీఎం వద్ద మొరపెట్టుకున్నారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా నాటి సీఐ శ్రీహరి, ఎస్ఐ భాషా తిరిగి తమనే బెదిరించారన్నారు. తనను, తన భార్యను నాలుగు రోజుల పాటు స్టేషన్లో ఉంచి తమ ఇంట్లోని రూ.38 లక్షల నగదు, ఇతర ఆస్తి పత్రాలు తీసుకెళ్లారని చెప్పుకున్నారు. తమకు చెందిన కొంత భూమిని ఎస్ఐ, సీఐ అమ్ముకున్నారని, తగిన న్యాయం చేయాలని కోరారు. చంపావతి నది నుంచి అక్రమంగా ఇసుక తరలింపును అడ్డుకున్నందుకు 2022లో తనపై వైసీపీ నేత మైపాడు ప్రసాద్ దాడి చేశారని, తిరిగి తనపైనే కేసులు పెట్టారని నెల్లిమర్లకు చెందిన పి.సురేష్ చెప్పుకొచ్చారు.

**అన్న క్యాంటీన్‌కు రూ. లక్ష విరాళం :** అన్నక్యాంటీన్ కు గొల్లపూడికి చెందిన వృద్ధురాలు యలమంచిలి బేబీ సరోజిని రూ. 1 లక్షను విరాళంగా అందించారు. ఎప్పటి నుంచో పొదుపు చేస్తూ వచ్చిన సొమ్మును అన్నక్యాంటీన్‌కు విరాళంగా ఇచ్చానన్నారు. ఈ సందర్భంగా సరోజినీని సీఎం అభినందించారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు వేగవంతం

- న్యాయశాఖ కార్యదర్శితో మంత్రి ఫరూక్ సమీక్ష



**అమరావతి,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయడంలో భాగంగా కార్యాచరణకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ విభాగం( లీగల్, లెజిస్లేటివ్ అఫైర్స్, జస్టిస్ ) కార్యదర్శిగా గౌరవ జి ప్రతిభా దేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు ఫ్యామిలీ కోర్టు, నాలుగవ జిల్లా అదనపు సెషన్స్ జడ్జి గా పనిచేస్తున్న శ్రీమతి ప్రతిభా దేవిని గత నెల 22వ తేదీన రాష్ట్ర న్యాయ విభాగం కార్యదర్శి గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగింది. రెండేళ్ల పాటు డిప్యూటేషన్ పై ప్రతిభా దేవి న్యాయశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా న్యాయ విభాగం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్ లతో మంత్రి ఫరూక్ న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోడమే కాకుండా, శాసనసభ,శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని పేర్కొన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంపై పకడ్బందీగా కార్యాచరణ చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం కర్నూలు ను న్యాయ రాజధాని అంటూ ప్రజలను మభ్యపెట్టడం జరిగిందని అన్నారు. రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతో న్యాయపరమైన సేవలు సీమ జిల్లాల ప్రజలకు అత్యంత చేరువ కానున్నాయని అన్నారు. మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్ తో రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు పునర్నిర్మానంపై మంత్రి ఫరూక్ చర్చించారు.

# ఈనెల 7, 8, 9 తేదీలలో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు

- 9 న సి.ఎం.చే తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, భారీ డ్రోన్ షో
- థమన్, రాహుల్ సిప్లిగంజ్, వందేమాతరం లచే మ్యూజికల్ కాన్సర్ట్



**హైదరాబాద్,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈనెల 7,8,9 తేదీలలో జరిగే ముగింపు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, , జీఏడీ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ఉత్సవాల చివరి మూడు రోజుల్లో సచివాలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రిచే తెలంగాణా తల్లి విగ్రహావిష్కరణ తోపాటు మూడు రోజుల పాటు సినీ రంగ ప్రముఖులచే మ్యూజికల్ నైట్, నగరంలోని ప్రముఖ హోటళ్లు, డ్వాక్రా, రెస్టారెంట్లు, సంస్థలచే స్టాళ్ళ ఏర్పాటు, భారీ ఎత్తున డ్రోన్ షో, లేజర్ షో, క్రాకర్స్ షో తదితర కార్యక్రమాలుంటాయని వివరించారు. డిసెంబర్ 7 వ తేదీన వందేమాతరం శ్రీనివాస్ బృందం, 8 వ తేదీన రాహుల్ సిప్లిగంజ్, 9 వ తేదీన థమన్ చే సినీ సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని తెలిపారు. ఈ నెల 9న ప్రధాన కార్యక్రమం సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేస్తారని, అనంతరం సభా కార్యక్రమం, గతంలో లేనివిధంగా డ్రోన్ షో, లేజర్ షో, క్రాకర్ ప్రదర్శన అనంతరం థమన్ చే ఐమాక్స్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. తెలుగు తల్లి ఫ్లయ్ ఓవర్ నుండి పీవీ మార్గ్ వరకు ఐదు కేంద్రాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికల్లో భిన్న రీతుల సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని

- 2లో

# నామినేటెడ్ పోస్టుల మరో జాబితా సిద్ధం




**అమరావతి,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** ఏ.పీ.లో కూటమి ప్రభుత్వం మరో కీలక ప్రకటనకు సిద్ధమైంది. కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తవుతోంది. ఎన్నికల్లో పని చేసిన మూడు పార్టీల నేతలు తమకు నామినేటెడ్ పదవుల పైన ఆశలు పెట్టుకున్నారు. ఆశావాహుల సంఖ్య భారీగా ఉంది. ఇప్పటికే రెండు జాబితాలను ప్రకటించారు. ఇంకా, చాలా మంది పదవులు దక్కుతాయనే నమ్మకంతో ఉన్నారు. తాజాగా సీఎం చంద్రబాబు – పవన్ చర్చల్లో మలి విడత జాబితా పైన చర్చించారు. ఈ లిస్టులో పలువురు సీనియర్లకు ఛాన్స్ దక్కే అవకాశం కనిపిస్తోంది.

**తుది కసరత్తు..** కూటమి ప్రభుత్వం ఇప్పటికే రెండు నామినేటెడ్ పదవుల జాబితాలను ప్రకటించింది. తొలి జాబితాలో 21 మందికి, రెండో జాబితాలో 59 మందికి అవకాశం కల్పించారు. అయితే, ఈ రెండు జాబితాల్లో మూడు పార్టీలకు చెందిన పలువురు సీనియర్లకు అవకాశం దక్కలేదు. ఎన్నికల్లో పార్టీ సూచన మేరకు సీట్లు త్యాగం చేసిన వారికి పదవులు ఇవ్వాల్సి ఉంది. దీంతో, ఇప్పుడు ఈ జాబితా పైన మూడు పార్టీల నుంచి అందిన జాబితాల పైన కసరత్తు జరుగుతోంది. తాజాగా చంద్రబాబు – పవన్ భేటీలోనూ ఈ అంశం పైన చర్చ జరిగింది. టీడీపీలో పలువురు సీనియర్ల ఈ లిస్టు లో తమ పేర్లు ఉంటాయనే ఆశతో ఉన్నారు.

**టీడీపీ నేతల ఆశలు..** టీడీపీ నుంచి మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, నాగుల్ మీరా, మేక పాటి చంద్రశేఖర్‌రెడ్డి, యామినీ బాల,రోండి కృష్ణ,చెంచల్ బాబు యాదవ్, వంటి వారు నిరీక్షిస్తున్నారు. అదే విధంగా ఎమ్మెల్యే సీట్లు త్యాగం చేసిన ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, పిఠాపురం సీటును త్యాగం చేసిన వర్మ, ప్రభాకర్ చౌదరి, సుగుణమ్మ, కు ఈ జాబితా లో ఛాన్స్ దక్కుతుందని చెబుతున్నారు. రాష్ట్రంలో దాదాపుగా 60 కి పైగా కార్పోరేషన్లు భర్తీ చేయాల్సి ఉందని అంచనా. వీటితో పాటగా ప్రణాళిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ వంటి వాటికి ఇప్పటికే పేర్లు ఖరారు అయినట్లు తెలుస్తోంది. వీటితో పాటుగా కుల సంఘాలకు నియామకాలు చేయాల్సి ఉంది. ఎన్నికల సమయంలో టీడీపీ గెలుపు కోసం పని చేసిన నేతలు సైతం ఈ సారి జాబితాలో తమకు ప్రాధాన్యత ఉంటుందని భావిస్తున్నారు.

**బీజేపీ - జనసేన నుంచి..** రాజానగరంకు చెందిన నేత పెందుర్తి వెంకటేశ్ కు తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యక్ర మాల పరిశీలన బాధ్యతలు కేబినెట్ హోదాతో అప్పగించారు. మాల్యాద్రి, దారపునేని నరేంద్ర, ఏవీ సుబ్బారెడ్డిపదవులు ఆశిస్తున్నారు. అదే విధంగా బీజేపీ నుంచి పాతూరు నాగభూషణం, అన్నం సతీష్, బాజీ, కోలా ఆనంద్ వంటి పేర్లు రేసులో ఉన్నాయి. జనసేన నుంచి అమ్మిశెట్టి వాసు, రాయపాటి అరుణ, రామకృష్ణ, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, ఆక్కల గాంధీ వంటి వారు ఆశలు పెట్టుకున్నారు. దీంతో, ఈ లిస్టులో ఎవరికి ఛాన్స్ దక్కుతుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# అమరావతిలో ఐదెకరాలు కొన్న సీఎం చంద్రబాబు



**అమరావతి,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని నగరంలో ఇంటి స్థలం కొన్నారు. అమరావతిలోని వెలగపూడి రెవెన్యూ పరిధిలో 5 ఎకరాల ప్లాట్ కొనుగోలు చేశారు. ఈ ప్లేస్ లో ఆయన సొంతిల్లు నిర్మించుకోనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన అతిథి గృహంలో ఉంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని నగరంలో 5 ఎకరాల స్థలం కొన్నారు. అమరావతి పరిధిలో బాబు వ్యక్తిగత వినియోగానికి 5 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఈ భూమి జడ్జిల బంగ్లాలు, అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్, ఎన్జీవోల రెసిడెన్సీల సమీపంలో ఉంది. సీఎం చంద్రబాబు ఇంటి నిర్మాణం కోసం ప్రత్యేకంగా ఈ స్థలాన్ని కొన్నట్లు సమాచారం. ఇక్కడ ప్రస్తుతం సాయిల్ టెస్టులు చేస్తున్నారు. ఐదెకరాల భూమిలో కొంత భాగంలో ఆయన ఇల్లు నిర్మించుకొని.. మిగిలిన స్థలం పార్కింగ్, సెక్యూరిటీ, గార్డెన్ ఇంట్లో పనివారి షెల్టర్లకు ఉంచనున్నారు.గతంలో అమరావతి రాజధానిగా పనులు దగ్గర పడితే అక్కడే సొంతిల్లు కట్టుకుంటా అని చంద్రబాబు పలు మార్లు చెప్పిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వెలగపూడి రెవెన్యూ పరిధిలోని 25వేల చదరపు గజాల ప్లాట్ కొన్నారు. దీనికి నాలుగు వైపుల రోడ్డు మార్గం ఉంది. అమరావతిలోని పరిపాలనా కార్యాలయాలకు ఇక్కడి నుంచి సులభంగా చేరుకోవచ్చు.ముగ్గురు రైతుల దగ్గరు నుంచి ఈ స్థలం కొనుగోలు చేశారు సీఎం చంద్రబాబు. ఇప్పటికే రైతులకు డబ్బులు కూడా చెల్లించినట్లు సమాచారం. ఇన్ని రోజుల నుంచి ఆయన ఉండవల్లి బ్రిడ్జి రోడ్ లోని లింగమనేని అతిథి గృహంలో ఉంటున్నారు. అమరావతి రాజధానిగా నిర్మాణమైయ్యాకే సొంత ఇల్లు కట్టుకుంటానని చాలాసార్లు చెప్పారు చంద్రబాబు. హైదరాబద్ లో కూడా ఈయనకు సొంత ఇల్లు ఉంది.

# ప్రతి దాన్యపుగింజా మద్దతు ధరకు కొనుగోలు చేస్తాం..

- పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్



**అవనిగడ్డ,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** సమర్ధవంతంగా నిజాయితీగా మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. బుధవారం అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో రెవెన్యూ సమావేశ మందిరంలో నియోజవర్గ స్థాయి ధాన్యం కొనుగోలు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే తొమ్మిది లక్షల 91వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.2,283 కోట్లు నగదు చెల్లించామన్నారు. ఇందులో రూ.2,067 కోట్లు సొమ్మును ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల్లోనే చెల్లించినట్లు తెలిపారు. తుఫాను నేపథ్యంలో 40 రోజులపాటు జరగాల్సిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ కేవలం మూడు రోజుల్లో హడావిడిగా జరుగుతున్న నేపథ్యంలో ఎదురైన సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరిస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాపై 11 లక్షల కోట్ల అప్పుల భారాన్ని వేసి వెళ్లినా, రైతులకు రూ.1,674 కోట్ల బకాయిలు మిగిల్చినా తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే రైతుల ధాన్యం బకాయిలు పూర్తిగా చెల్లించినట్లు తెలిపారు. కౌలు రైతులకు కూడా ఈ క్రాప్ నమోదు చేసి ధాన్యం సొమ్ము నేరుగా వారి ఖాతాలకే తెలుస్తున్న ఘనత తమ కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకే ధాన్యం అమ్ముకునే అవకాశం కల్పించటంతో పాటు జిపిఎస్ నిబంధన కూడా తొలగించామన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కొందరు మిల్లర్లు దళారులు కలసి ధర తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అరికట్టేందుకు కఠినమైన చర్యలు చేపడతామన్నారు. రైతులకు ఇబ్బంది కలిగించే మిల్లర్లపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. తాను పర్యటిస్తున్న ప్రాంతాల్లో ఇరవై ఐదు శాతం తేమ ఉన్నా తక్షణమే ధాన్యం కొనేలా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. డ్రయ్యర్ల సౌకర్యం ఉన్న మిల్లులకు క్వింటాకు తొమ్మిది రూపాయలు ఎఫ్.సీ.ఐ ద్వారా నిధులు అందిస్తామన్నారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాట్సాప్ సేవలు వినియోగించుకుని 73373 59375 నెంబరుకు రైతు హాయ్ అని పోస్ట్ చేస్తే అధికారులే రైతు వద్దకు వచ్చి ధాన్యం కొనుగోలు చేసే సౌకర్యం తెచ్చినట్లు తెలిపారు. రైతులు పండించిన 1262 రకం ధాన్యం మొత్తం మిల్లర్లు కొనాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది ప్రతిరోజు తప్పనిసరిగా 5-6 గంటలు క్షేత్ర స్థాయిలో తిరిగి రైతులకు సహకరించాలని ఆదేశించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ

- 2లో



# పెడన ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో రోశయ్య వర్ధంతి



**పెడన,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి ప్రార్ధన మందిరము నందు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా రోశయ్య చిత్రపటానికి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి చిన్నా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో అత్యంత విలువలు నిబద్ధత గల ఏకైక నాయకుడు కొణిజేటి రోశయ్యఅని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా తమిళనాడు గవర్నర్ గా ఆంధ్రప్రదేశ్ లో వివిధ శాఖలకు మంత్రిగా ఎంతో సమర్ధవంతంగా పనిచేశారని డా కొల్లూరి కొనియాడారు. నేటి యువ రాజకీయ నాయకులు రోశయ్య ఆశయాలు ఆదర్శంగా తీసుకోవాలని డా కొల్లూరి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వెంకట వరప్రసాదరావు సభ్యులు జల్లూరి రమేష్ పాదర్తి శ్రీనివాస్ భవిరిశెట్టి రాఘవయ్య కొల్లూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జీజీహెచ్ లో సంక్లిష్ట చికిత్స విజయవంతం



**కాకినాడ,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** ఉభయగోదావరి జిల్లాలకు పేదల పాలిట ఆరోగ్యప్రదాయని అయిన కాకినాడ జనరల్ ఆసుపత్రిలో సాధారణ శాస్త్ర చికిత్స విభాగము నందు అరుదైన సంక్లిష్ట శస్త్రచికిత్స విజయవంతం అయ్యింది. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రమాదవశాత్తు టైల్స్ క్లీనింగ్ యాసిడ్ మింగిన కేసులో అన్నవాహిక (ఈసోఫస్ )కృసించి ఆహారం ,మంచినీరు తీసుకోలేని పరిస్థితిలో పవన్ కుమార్ అనే వ్యక్తి రామచంద్రపురం నుండి వైద్యం నిమిత్తం జీజీహెచ్ ను ఆశ్రయించినారు. ప్రొఫెసర్ ఆఫ్ సర్జరీ డాక్టర్ ఏ కిషోర్ బాబు శరీరం నందు జీర్ణ ప్రక్రియ సక్రమంగా జరుగు విధమున అన్నవాహికను తొలగించి దానికి బదులుగా ఎడమవైపు పెద్దప్రేగును ప్రత్యామ్నాయంగా మార్చి ఈ శస్త్ర చికిత్సను విజయవంతం చేసినారు. ఇటువంటి సంక్లిష్ట ఆపరేషన్ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మొదటిసారి విజయవంతం చేయడానికి శస్త్ర చికిత్స బృంద సభ్యులైన డాక్టర్ సమంత కుమార్ , డాక్టర్ శ్రీనివాస,డాక్టర్ శివరాం ప్రసాద్ డాక్టర్ కావ్య తోడ్పడినారు. అనస్థీషియా సియా విభాగాధిపతి డాక్టర్ విష్ణు వర్ధన్,అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శకుంతల సేవలు అందించినారు. ఖరీదైన ఈ శస్త్రచికిత్స విజయవంతంగా, ఉచితముగా ఎన్టీఆర్ వైద్య సేవ అందు నిర్వహించినందుకు పవన్ కుమార్ తన కృతజ్ఞతలు తెలిపినారు. సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి శస్త్ర చికిత్స, అనస్థీషియా విభాగం నిపుణులను ఈ సందర్భంగా ప్రశంసించారు. జీజీహెచ్ లో గల అనుభవజ్ఞులైన వైద్యుల సేవలను ప్రజలందరూ అంది పుచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఆర్ లక్ష్మణ్ యాదవ్ కి మంత్రి పదవి ఇవ్వాలి..

● భేరి రామచందర్ యాదవ్ డిమాండ్



**హైదరాబాద్,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** ఆర్ లక్ష్మణ్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులనీ, అఖిలభారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి గా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వెనుకబడిన అన్ని వర్గాలకు ప్రతినిత్యం సేవలు చేస్తారు. కాంగ్రెస్ పార్టీ నమ్ముకుని ఉన్న ఆర్ లక్ష్మణ్ యాదవ్ కి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కి సోనియా గాంధీ కి, రాహుల్ గాంధీ కి తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి బిసి సీనియర్ నాయకులు హనుమంతరావు కి అన్ని బీసీ సంఘాల తరఫున కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేస్తున్నట్లు భేరి రామచందర్ యాదవ్ బీసీ ఐక్య వేదిక తరపున యాదవ్ సంఘాల తరఫున, బీసీ సంఘాల తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మధు యాదవ్, అందెల సత్యనారాయణ యాదవ్ మరియు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య కు ఘన నివాళి



**వీరులపాడు,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** వీరుల పాడు మండలం, జుజ్జూరు గ్రామంలో అమరజీవి పొట్టి శ్రీరాములు గారి విగ్రహం వద్ద స్థానిక ఆర్య వైశ్యులు మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య మూడో వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ముందుగా రోశయ్య చిత్రపటానికి వేర్లపాడు మండల ఆర్య వైశ్య సంఘ మాజీ అధ్యక్షులు సోము లక్ష్మీనారాయణ (సుందర్ రావు) పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పామిడి మర్రి సీతారామయ్య మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసి నటువంటి వ్యక్తి రోశయ్య గారిని, 5 గురు ముఖ్యమంత్రుల సారధ్యంలో వివిధ రకాల శాఖల మంత్రిగా పనిచేశారు, హోం శాఖ, వాణిజ్య శాఖ, రోడ్ల భావన శాఖ, వైద్యశాఖ, ఆర్థిక శాఖ, తదితర శాఖలో నిర్వహించిన వాటాన్నిటిని వన్నె తీసుకువచ్చారన్నారు. అదేవిధంగా తమిళనాడు గవర్నర్ గా కూడా బాధ్యతలు చేపట్టారనీ, దేశ చరిత్రలోనే 15 సార్లు రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రిగా రికార్డులు సృష్టించారనీ పేర్కొన్నారు. కాంగ్రెస్ లో తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి తాను చనిపోయే వరకు కూడా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారనీ,సుదీర్ఘం కాలం రాజకీయాల్లో ఉన్న తన కుటుంబ సభ్యుల్ని ఎవరిని రాజకీయ వారసులుగా తీసుకురాలేదన్నారు. మచ్చలేని రాజకీయ వ్యక్తిగా ఆయన విపక్షాల ప్రశంసలు సైతం అందుకున్నారనీ, అటువంటి రాజకీయ నాయకుడు నేటితరం రాజకీయ నాయకులు అందరికీ కూడా ఆదర్శమూర్తి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పమిడిమర్రి పెద్ద జగన్, పమిడిమర్రి రామకృష్ణ ప్రసాద్, పమిడిమర్రి సాయికిరణ్, దూపుగుంట్ల శ్రీనివాసరావు, దుపుగుంట్ల రమణ, దూపుగుంట్ల రాము, దూపుగుంట్ల మహేష్, దూపుగుంట్ల సాంబశివరావు, పమిడిమర్రి సుబ్బారావు, అమర్ మోహన్ రావు, కటకం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ క్రిస్మస్ వేడుకలు



**కాకినాడ రూరల్,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ వైద్య నగర్ లో గల బెరాక చర్చిలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవ.డిజి.సామ్యూల్ సాగర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుల్లో బిషప్.సిహెచ్.సామ్యూల్ సుదర్శనం క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ )హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ క్రైస్తవులకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. క్రైస్తవుల సమస్యలు పరిష్కరించేందుకు తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. రానున్న క్రిస్మస్, నూతన సంవత్సర పర్వదినాలను క్రైస్తవులందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ ని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు డా. జోసెఫ్ బెన్నీ,రెవ.డి.విక్టర్ సామ్యూల్,రెవ.పి.సురేంద్ర కుమార్,డా.శీరం ఐజక్,జాన్ బెంజి, పిఎం.హెన్రీ,సిటిసి డైరెక్టర్ ఎంఎస్. విలియమ్స్, రెవ.డా.మిస్సా విజయ్ కుమార్,కాకినాడ మండలం అధ్యక్షులు,ఆయా సంఘాల ప్రతినిధులు పలువురు,ప్రముఖులు, పాల్గొన్నారు.

# ప్రతి దాన్యపుగింజా మద్దతు ధరకు కొనుగోలు చేస్తాం..

(మొదటిపేజీ తరువాయి)



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ పాలన ఐదేళ్లలో వ్యవసాయ, ఇరిగేషన్, డ్రైనేజీ రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. ధాన్యం సొమ్ము కూడా గత ప్రభుత్వం సకాలంలో ఇవ్వలేదన్నారు. ఇప్పటికే అవనిగడ్డ నియోజకవర్గంలో 12,272 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 1,441 మంది రైతులకు రూ.25 కోట్ల 89 లక్షలు సొమ్ము కూడా చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. వ్యవసాయ, ఇరిగేషన్ రంగాలకు పునరుత్తేజం కలిగించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పులిగడ్డ ఆక్విడెక్ట్ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. అవనిగడ్డలో పుట్టి పెరిగిన గత ప్రభుత్వ ఇరిగేషన్ మంత్రి ఈ నియోజకవర్గానికి చేసింది సూన్యం కాగా వచ్చిన నిధులు కూడా వెనక్కు పోయాయన్నారు. ఈ దశలో కూటమి ప్రభుత్వం రైతులకు మేమున్నాం అనే భరోసా కల్పించేందుకు, ఐదేళ్లుగా నష్టపోయిన రైతులను కాపాడేందుకు శత విధాలుగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తెలిపారు. చల్లపల్లి మండలం మాజేరు వద్ద మంత్రి మనోహర్ కు బుద్ధప్రసాద్ ఘనస్వాగతం పలికారు. దారిపొడవునా రైతులతో మమేకమవుతూ , క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ నాదెండ్ల పర్యటన కొనసాగింది. సమావేశంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ బోడపాటి శివదత్తు, ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్, డీఎస్ఓ వి.పార్వతి, ఆర్డీఓ కే.స్వాతి, సివిల్ సప్లైస్ డీఎం పద్మజారాణి, నియోజకవర్గ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తిరువూరులో భూకంపం పగిలి పోయినా ఇంటి గోడలు..



**తిరువూరు,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజవర్గంలోనీ గంపలగూడెం, విస్సన్నపేట, తిరువూరు పట్టణ పరిధిలో ఒక్కసారిగా భూమి కంపించింది. ఇళ్లలోని వస్తువులు కింద పడడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఉదయం 7 గంటల27 నిమిషాలకు భూమి కంపించిన సమయంలో వంట గదిలోని సామాగ్రి ఒక్కసారిగా కింద పడడంతో భయాందోళనకు గురై బయటకు పరుగులు తీసారు. భూకంపం దాటికి ఒకటో వార్డులోని రాజుపేటలో చామర్తి రామ కోటేశ్వరరావు ఇంటి గోడలు నెర్రిచ్చాయి. దీంతో ఒకసారి తీవ్ర భయాందోళనకు గురైనట్టు పేర్కొన్నారు. మొదటిసారి భూకంపం అనేది ఇలా ఉంటుందని ప్రజలు తీవ్ర భయాందోళన చెందారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనదారులకు చెక్ పెట్టిన సిఐ , ఎస్ ఐ.



**తిరువూరు,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణ పరిధిలో బోసుబొమ్మ సెంటర్ లో విజయవాడ సి పి ఎస్ వి. రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.గిరిబాబు, సబ్ ఇన్స్పెక్టర్ సెక్టార్ 1 కే వీ జీ వీ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది తో కలిసి పట్టణ సెంటర్ లో ట్రాఫిక్ నియంత్రణ లో భాగంగా వాహనాలు తనిఖీలు చేసి నెంబర్ ప్లేట్ లేనటువంటి వాహనాదారులకు అపరాధ రుసుము విధించి మైనర్ లకు టూ వీలర్ ఇవ్వకూడదని ప్రతి ఒక్కరు వాహనదారులు నెంబర్ ప్లేట్లు కలిగివుండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ ఏ.కృష్ణారెడ్డి,కానిస్టేబుల్ వెంకటకృష్ణ,శివశంకర్, హోంగార్డు షేక్.హబీబ్,రాంబాబు పాల్గొన్నారు...

# రక్తదానం చేసిన స్వరాజ్ ట్రాక్టర్ షోరూమ్ మెకానిక్ కొంగల సందీప్



**తిరువూరు,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** బోసు బొమ్మ సెంటర్ ఎం వి ఎస్ సర్జికల్ (డాక్టర్ రమేష్ బాబు) హాస్పటల్లో తిరువూరు పట్టణ పరిధిలోని 15వ వార్డు చెందిన షేక్ షమీం కనితి వ్యాధి తో బాధపడుతూ చికిత్స పొందుతుంది ఆమెకు సర్జరీ నిమిత్తం అత్యవసరంగా ఏ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ అవసరం కాగా తిరువూరు హెల్పింగ్ హ్యాండ్స్ కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ ఫోన్లో సంప్రదించారు వెంటనే స్పందించిన ప్రసాద్ గ్రూపు సభ్యులైన మెకానిక్ కొంగల సందీప్ (ఏ.కొండూరు మండలం కంభంపాడు గ్రామం) కి తెలపగా నిముషాల వ్యవధిలో హాస్పిటల్ వచ్చి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ ఉపాధ్యక్షులు కౌన్సిలర్ మోదుగు ప్రసాద్, గ్రూపు సభ్యులు జర్నలిస్ట్ ఎం. నరేష్, ల్యాబ్ టెక్నీషియన్ ఇస్లావత్ అర్జున్, హాస్పటల్ సిబ్బంది చాట్ల కోటి,కోట ఇలియాజర్, తిరుమల శెట్టి రామకృష్ణ పాల్గొన్నారు. అత్యవసర సమయంలో ఫోన్ చేసిన వెంటనే స్పందించి క్షణాల వ్యవధిలో హాస్పటల్ కి వచ్చి బ్లడ్ డొనేట్ చేసిన మెకానిక్ సందీప్ కు డాక్టర్ రమేష్ బాబు, షమీం కుటుంబ సభ్యులు, కౌన్సిలర్ ప్రసాద్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# నీటి సంఘాల ఓటర్ల జాబితాలో అవకతవకలపై తహసీల్దార్ కు ఫిర్యాదు



**జి.కొండూరు,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** జి.కొండూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నిర్వహిం చనున్న నీటి సంఘాల ఎన్నికలకు సంబందించి సంబంధిత శాఖా అధికారు లు విడుదల చేసిన ఓటర్ల జాబితాలో చాలావరకు అవకతవకలు వున్నాయని ఓటర్ల జాబితాను సవరణ చేయాలని చిన నందిగామ గ్రామానికి చెందిన పెండెం రాజేంద్రప్రసాద్, కుంటముక్కల గ్రామానికి చెందిన చింతయ్య లు బుధవారం సాయంత్రం జి.కొండూరు తహశీల్దార్ సిహెచ్.వెంకటేశ్వర్లు కు ఫిర్యాదు చేశారు. చెరువు క్రింద భూమి ఉన్న రైతుల పేర్లు కొన్ని తొలగించి, అసలు చెరువు క్రింద భూమిలేని వారిని రైతులుగా నమోదుచేసి, ఓట్లను చేర్చినారని, దీంతో ఈ ఎన్నికలలో రైతులకు మంచి చేయాలని, నీటి సంఘం ఎన్నికల్లో పోటీ చేయదలచిన కొంతమంది రైతులకు లిస్టులో పేర్లు లేకపోవడంతో నిరాశ ఎదురవుతుందని రాజేంద్రప్రసాద్ తహశీల్దార్ కు వివరిం చారు. నీటి సంఘం ఓటర్ల జాబితాలో అవకతవకలు చోటు చేసుకోవడంతో భూమికలిగివున్న రైతులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. జి.కొండూరు మండల పరిధిలోని చిన నందిగామ, కోడూరు, వెల్లటూరు, కుంటముక్కల గ్రామాలకు సంబంధించి ఓటర్ల జాబితా లో అవకతవకలు బాగా జరిగాయని వారు తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లా రు. పైన పేర్కొన్న గ్రామాల నీటి సంఘం ఓటర్ల జాబితాలోని అవకతవకలను గుర్తించి ఖచ్చితమైన ఓటర్ల లిస్టును తయారుచేసి, ఆయా చెరువుల క్రింద భూమిఉన్న ప్రతి ఒక్క రైతుకు ఓటు హక్కును కల్పించి,ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని తహశీల్దార్ ను కోరారు.

# ఈనెల 7, 8, 9 తేదీలలో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఇదే మార్గంలో ఫుడ్ స్టాళ్లు, హస్తకళల స్టాళ్లు, పలు శాఖల స్టాళ్లతో దాదాపు 120 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యువతకై సెల్ఫీ పాయింట్లను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ట్యాంక్ బండ్ నుండి రాజీవ్ గాంధీ జంక్షన్, సచివాలయం, ఇందిరా గాంధీ ఐమాక్స్ జంక్షన్ నుండి పీవీ నర్సింహా రావు మార్గ్ వరకు రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించాలని తెలిపారు. ఈ మూడు రోజుల పాటు పెద్ద సంఖ్యలో నగర వాసులు వచ్చే అవకాశమున్నందున వారికి తాగునీరు, టాయిలెట్ల ఏర్పాట్లు, తగు భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా 9 వ తేదీన తెలంగాణా తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఒక లక్ష మంది హాజరయ్యే అవకాశమున్నందున తగు ఏర్పాట్లను చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పర్యటక శాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, జలమండలి ఎం.డి అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ADGP సంజయ్ కుమార్ జైన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ఓరేటర్ గా రాణిస్తున్న నారాయణ విద్యార్థులు

● మెయిన్స్ లో తమ సత్తాచాటుతున్న విద్యార్థులు



**మైలవరం,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** విజయవాడ వేదికగా మాస్టర్ ఓరేటర్ కాంటెస్ట్ సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ మరియు విభాగాధిపతుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక మైలవరం నారాయణ స్కూల్ విద్యార్థులు ఫైనల్ రౌండ్ కు చేరుకున్నా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా విచ్చేసిన ఏ.జి.యం హరీష్ బసవరాజు సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ హెచ్.ఓ.డి వేదవతి తో కలిసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ మాస్టర్ ఓరేటర్ కాంటెస్ట్ (MOC) కోసం దాదాపు 25 బ్రాంచ్ ల నుంచి 150 మంది విద్యార్థు లు ఎంపిక కాగా మైలవరం బ్రాంచ్ నుంచి అరవింద్ (1వ తరగతి), జావేద్ బాషా (2వ తరగతి) అమినా సుల్తానా (5వ తరగతి) టి.శృతి (7వ తరగతి), సాయి సూర్య (9వ తరగతి) విద్యార్థు లు అత్యంత ప్రతిభ కనబరిచి బహుమ తులు సాధించినట్లు స్కూల్ పిన్సిపాల్ యస్.రత్న కుమారి బుధవారం తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ప్రస్తుతం పెరుగుతున్న పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా తమ వ్యక్తిత్వ వికాసానికి మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగు పరుచుకునేం దుకు ఈ తరహా కార్యక్రమాలను నిర్వహిస్తునందుకు సంతోషంగా ఉందన్నారు. గడిచిన మెయిన్స్ లో సత్తా చాటుతున్న ఈ టెక్నో మరియు "ఒలం పియాడ్" విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందిచారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ.దివ్య ,ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ అదిలక్ష్మి, ఈ ఛాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ మనిషి ఈ టెక్నో మరియు ఒలంపియాడ్ డీన్ శామ్సన్ పాల్గొన్నా రు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన , పెనుగంచిప్రోలు గ్రామములో నాన్ భవిత సెంటర్ (ఎన్ ఆర్ ఎస్ టిసి) ఎంపీపీ ఎస్ జి ఐ పెనుగంచిప్రోలు పాఠ శాల నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమము బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎంఈఓ. డి.రవీంద్ర, ఎంపీపి మార్కపూడి. గాంధీ, జడ్పిటిసి వూట్ల.నాగముణి,ఎంపీడీవో జి.శ్రీను, తహసీల్దార్.ఏ. శాంతి లక్ష్మి,మహిళా సమైక్య అధ్యక్షురాలు.కర్ల.కోటేశ్వరి,ఏ ఓ.సిద్దారెడ్డి, ఈవో పి ఆర్ ఓ సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. జలజ, ఎల్. రాజ్యలక్ష్మి, జగదీష్, సమత విద్యా ఉపాధ్యాయులు వి.శివ పార్వతి, పి.జోమన్ లేపి, ఎన్. భారతి, ఎం ఆర్ సి సిబ్బంది, సిఆర్పిఎస్ జొన్నలగడ్డ. గోపాలరావు. మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఇటీవలే నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

# శ్రీతిరుపతమ్మ ను వికలాంగులు కూడ దర్శించుకునే ఏర్పాట్లు చేయాలి..

● వికలాంగురాలు వేడుకోలు



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని వికలాంగులు కూడా దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని ఓ వికలాంగురాలు బుధవారం ఆలయ అధికారుల ను వేడుకున్నారు. దూర ప్రాంతం నుంచి అమ్మవారి దర్శనానికి బంధు గుణంతో వచ్చిన ఆమె ట్రై సైకిల్ తో గుడిలోకి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇది చూసిన మిగతా భక్తులు ఆ వికలాంగురాలిని ఎత్తుకొని గుడిలో కీ తీసుకెళ్లి అమ్మవారి దర్శనం చేయించారు. ప్రతిరోజు వేల సంఖ్యలో భక్తులు దర్శించుకునే అమ్మవారి ఆలయంలో వికలాంగుల కోసం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అమ్మవారి దర్శనం కోసం వచ్చే వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆమె కోరారు.

# ఉచిత శిక్షణ కు దరఖాస్తులు ఆహ్వానం..!

**విజయవాడ,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కానూరు లో "ఫెడరల్ స్కిల్ అకాడమీ" ట్రైనింగ్ సెంటర్ నందు ప్రస్తుత జాబ్ మార్కెట్లో మంచి ప్రాముఖ్యత కలిగినటువంటి "టాలీ" కోర్సుపై సర్టిఫికెట్ తో కూడిన ఉచిత శిక్షణ తో పాటు ఖచ్చితమైన ఉద్యోగావకాశాలకు సంబంధించి అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు తెలియజేసారు. అనంతరం జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు మాట్లాడుతూ, ఈ శిక్షణలకు బి.కామ్, బీఎ, బీబీఎ, ఎమ్.కామ్ పూర్తి చేసిన 18 నుండి 30 సంవత్సరాల అభ్యర్థులు అర్హులు అని తెలియజేసారు. ఈ నెల 09-12-2024 శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. శిక్షణ అనంతరం ప్రముఖ ప్రైవేటు రంగ సంస్థలలో ఉద్యోగావకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా కానూరు లోని తులసినగర్ లో గల "ఫెడరల్ స్కిల్ అకాడమీ" ట్రైనింగ్ సెంటర్ కు తమ విద్యార్హత ధ్రువపత్రాలతో పాటు, ఆధార్ కాపీ మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో వచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 87146 92747 నంబర్ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# మహిళా కార్మికుల జిల్లా సదస్సు ను జయప్రదం చేయండి - సిఐటీయు జిల్లా కార్యదర్శి కమల పిలుపు..

**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మహిళా కార్మికుల జిల్లా సదస్సును జయప్రదం చేయాలి అన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి, ఎ.కమల పిలుపు నిచ్చారు. పెనుగంచిప్రోలు లో బుధవారం జరిగిన సమావేశం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,భవన నిర్మాణ రంగంలో, తాపీ, స్లాబ్ ముఠా,మట్టి పని, కాంక్రీట్, తదితర పనుల్లో మహిళలు గణనీయంగా పనిచేస్తున్నారని, అత్యధిక మంది శారీరక శ్రమతో కూడిన పనులు చేస్తున్న, ఈ మహిళా కార్మికులకు, ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రత్యేక పథకాలు, సౌకర్యాలు గాని అందడం లేదని ఆమె విమర్శించారు. మహిళా కార్మికుల సమస్యల గురించి చర్చించి, కార్యాచరణ రూపొందించడానికి, డిసెంబర్8వతేదీనరామవరప్పాడులో మహిళా కార్మికుల జిల్లా సదస్సు, ఉదయం 10 గంటలు నుండి జరుగుతుందని, కావున నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. తాపీ పని, స్లాబ్ ముఠా,మట్టి పని కాంక్రీట్,తదిదిర పనుల్లో, మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. అయినా వారికి



ప్రభుత్వం సంక్షేమ బోర్డు నుండి రావాల్సిన పథకాలు అమలు చేయడం లేదని, నిర్మాణ కార్మికుల్లో ఉన్న మహిళా కార్మికులకు, నెలకు మూడు రోజులు సెలవు ఇవ్వాలని, దానికి సంక్షేమ బోర్డు ద్వారా వేతనం చెల్లించాలని, అంతేకాక గర్భిణీ స్త్రీ కి, ప్రసవానికి ముందు ఒక నెల, ప్రసవం తర్వాత మూడు నెలలు చొప్పున ,మొత్తం నాలుగు నెలలు సెలవు ఇచ్చి సంక్షేమ బోర్డు ద్వారా వేతనం చెల్లించాలని ఆమె కోరారు. సంక్షేమ బోర్డులో మహిళల కోసం ప్రత్యేకంగా పథకాలు పెట్టి, అమలు చేయాలని ,మహిళా కార్మికుల బిడ్డల చదువులకు ఆర్థిక సహాయం చేయడం, స్వయం ఉపాధి పథకాలు అమలు చేయడం, ఉపాధి పథకాలు అమలు చేయడం, వడ్డీ లేని రుణాలు అందించడం, వంటి పలు పథకాలు వివిధ రాష్ట్రాలో అమలవుతున్నాయని ఆమె అన్నారు. ఆ పథకాలన్నిటిని మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వాలకు ,వీరి సంక్షేమ పట్టడం లేదని, వీటితో పాటు పని ప్రదేశాల్లో అడ్డాలలో మహిళా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఆమె ఆరోపించారు. మహిళా కార్మికులు ఎదుర్కొనే, ప్రత్యేక సమస్యలపై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం, కార్యాచరణ రూపొందించడానికే ఈ జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని, ఆమె తెలియజేశారు. కావున డిసెంబర్ 8న జరిగే భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మహిళా కార్మికులందరూ,పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండలం సిఐటియు కార్యదర్శి దార. నాగేశ్వరరావు, భవన నిర్మాణ కార్మికులు బాణావత్ బుచ్చయ్య, కట్ట పార్వతి,ఎ.దాసు తదితరులు పాల్గొన్నారు.....

# " మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత"



**అడ్డగూడూర్: డిసెంబర్4 (వార్త ప్రభ)**అడ్డ గూడూరు మండల పరిధిలోని చిన్న పడి శాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చుక్క రాములు అనారోగ్యంతో మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశానుసారం స్థానిక కాంగ్రెస్ నాయకులు బుధవారం రాములు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు తదనంతరం బాధిత కుటుంబాన్ని ఓదార్చి మృతుడి కుటుంబ సభ్యులకు 13 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆల్లె యేసు రత్నం, దెబ్బటి సైదులు, మాజీ ఎంపీటీసీ భుష్పాక చెన్నయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు పూలపల్లి యాదవ రెడ్డి, కాటి చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముసుకు బిక్షం రెడ్డి, తీగల సికిందర్ రెడ్డి, అంబటి రామ నరసయ్య, ఓర్స్ నవీన్, చూడి దా చిన్న గట్టయ్య, అంబటి యాదయ్య, అంబటి సోమయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 2500 ఇవ్వాల్సిందే

- మహాలక్ష్మీ కింద రూ. 2500 ఇవ్వడంతో పాటు గత 12 నెలల కాలానికి గానూ బాకీ పడ్డ రూ 30 వేలు చెల్లించాలి
- రేవంత్ సీఎం అయిన తర్వాత ఆరు నెలల పాటు ఒక్క ప్రాజెక్టు లో స్పూన్ మట్టి కూడా తియ్యలేదు
- రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణ జలాలను తరలించుకుపోతుంటే సీఎం రేవంత్ రెడ్డి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు
- తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడం కాదు... మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేసినప్పుడే తెలంగాణ తల్లికి నిజమైన నివాళి
- తెలంగాణ జాగృతి ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాల నాయకుల సమావేశంలో

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**హైదరాబాద్ డిసెంబర్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి)**: అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంటపడుతూనే ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. ప్రభుత్వంలో జరిగే తప్పులను తెలంగాణ జాగృతి సంస్థ ఎప్పటికప్పుడు ఎత్తిచూపిస్తుందన్నారు. బుధవారం నాడు తన నివాసంలో జరిగిన తెలంగాణ జాగృతి వరంగల్, నల్గొండ జిల్లాల నాయకుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ప్రసంగించారు. ముఖ్యమంత్రి తమకు ఏదో చేస్తారన్న విశ్వసం ప్రజల్లో లేదని స్పష్టం చేశారు. "మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా ఇవ్వడం లేదు. నెలకు రూ. 2500 చొప్పున రూ. 30 వేలు ఒక్కో మహిళకు సీఎం బాకీ ఉన్నారు. రూ. 2 వేలు పెన్షన్ పెంచామని చెప్పారు కానీ పెంచలేదు. ఆ మొత్తం కూడా ఒక్కొక్కరికి రూ. 24 వేలు సీఎం బాకీ పడ్డారు. వీటన్నింటిపై మనం ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి."మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడే తెలంగాణ తల్లికి నిజమైన నివాళి అర్పించినవాళ్లవుతారని స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి రూపురేఖలు మార్పు పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిమళ్లింపు రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. ప్రజల పట్ల ప్రేమపూర్వకంగా వ్యవహరించడం, ప్రజా సమస్యలపై ప్రశ్నించడమే తెలంగాణ సంస్కృతి అని తెలిపారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు తెలంగాణ చేతిలో ఉండేదని, ఇప్పుడు అక్కడ కేంద్ర బలగాలు మోహరించాయని తెలిపారు. "నరసింహావతారంలా పేగులు మెడల వేసుకుంటా అని సీఎం అంటున్నారు కాదా ? నిజంగా ధైర్యం ఉంటే నాగార్జున సాగర్ వద్ద నరసింహావతారం ఎత్తి కేంద్ర బలగాలను వెనక్కి పంపించి మన నీళు మనకు తీసుకురావాలని సవాలు చేస్తున్నాను" అని వ్యాఖ్యానించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణ జలాలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరలించుకుపోతుంటే సీఎం రేవంత్ రెడ్డి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. ఏ హస్టల్ లో ఏ ఆడపిల్లకు అన్యాయం జరిగి చనిపోయినా అక్కడికి వెల్లి ఆ అన్యాయాన్ని ప్రశ్నించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాము. ఆ తర్వాత దేశ వ్యాప్తంగా వస్తున్న సామాజిక మార్పులను పరిగణలోకి తీసుకొని బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం అంశాన్ని తీసుకున్నాము అని వ్యాఖ్యానించారు. గతంలో ప్రారంభించిన కార్యచరణను ముందుకు తీసుకెళ్తామని ప్రకటించారు. అనేక వర్గాల నుంచి తమకు మద్ధతు వస్తోందని చెప్పారు. కేసీఆర్ స్పూర్తితో, ప్రొఫెసర్ జయశంకర్ మార్గదర్శకత్వంలో తెలంగాణ జాగృతి సంస్థ ఏర్పడిందని, తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా అనేక సామాజిక అంశాలపై తెలంగాణ జాగృతి ఉద్యమించిందని తెలిపారు. అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం పోరాడి సాధించామని గుర్తు చేశారు. 16 రాజకీయ పార్టీలను ఒప్పించి మహిళా రిజర్వేషన్ చట్టం సాకారం కావడానికి కృషి చేశామని స్పష్టం చేశారు.



# రైల్వే స్టేషన్లో ఎన్నికల సందడి

- ఎన్నికల్లో విజయడంకా మోగిస్తాం
- ఎస్సిఆర్ఎంయు ధీమా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, రైల్వే స్టేషన్ లో గుర్తింపు సంఘం ఎన్నికల సందడి నెలకొంది. రైల్వే గుర్తింపు సంఘం ఎన్నికల పోలింగ్ ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభమైంది. కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ నందు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల సరళి ని పరిశీలించుటకు భద్రాచలం రోడ్ రైల్వే ఏరియా అధికారి రామ్ భజన్ మీనా ను ఎన్నికల అధికారిగా నియమించారు. ఈ ఎన్నికల్లో ఐదు కార్మిక సంఘాలు పోటీ పడుతుండగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ మధ్యనే ప్రధానమైన పోటీ నెలకొంది. ఈ గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయడంకా మోగిస్తామని ఎస్సిఆర్ఎంయు ధీమా వ్యక్తం చేస్తుంది. కొత్తగూడెం రైల్వే స్టేషన్ నందు ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో 828 మంది ఓటర్లు ఉన్నారు. వారంతా గురు, శుక్రవారాలు సైతం తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు పోలింగ్ సమయం ముగిసేసరికి 351 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో రైల్వే స్టేషన్ వద్ద రైల్వే పోలీసులతో పాటు స్థానిక సివిల్ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. 4,5 తేదీలలో అందుబాటులో లేని రన్నింగ్ స్టాఫ్ (లోకో పైలట్, గార్డ్)లకు 6వ తేదీన ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటును కల్పించారు.



# తెలంగాణ ఉద్యమకారులు మోరే భాస్కర్ మృతి

## నివాళులర్పించిన డీజేయూ



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, తెలంగాణ ఉద్యమకారుడు, మలిదశ ఉద్యమ నేత మోరే భాస్కర్ మ్రతి బాధాకరమని ఆయన మరణం ఈ ప్రాంతానికి తీరని లోటని డెమోక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్ భద్రాద్రి జిల్లా కన్వీనర్ సీమకుర్తి రామకృష్ణ అన్నారు. శ్వాస సంబంధిత ఇబ్బందితో చికిత్స పొందుతు బుధవారం తుది శ్వాస విడిచిన మోరే భాస్కర్ పార్థివదేహానికి డీజేయూ నాయకులు సీమకుర్తి రామకృష్ణ, చెంగపొంగు సైదులు, అఫ్జల్ పఠాన్, కరాటే మొగిలి, వినోద్, కోటేష్ యాదవ్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు భద్రాద్రి జిల్లా నుంచి తెలంగాణ మలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా ఇక్కడ ప్రజలను ఉద్యమం వైపు మళ్లించడంలో ఆయన కీలకపాత్ర పోషించాడని, కేసిఆర్ వెంట నడిచి ఉద్యమ సమయంలో జైలు జీవితాన్ని కూడా గడిపారని, కేసీఆర్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు జరిపి జిల్లాలో ఉద్యమాన్ని నడిపించారన్నారు.తెలంగాణ ఉద్యమకారులు మోరే భాస్కర్ మృతి

**నివాళులర్పించిన డీజేయూ** కొత్తగూడెం ( ) తెలంగాణ ఉద్యమకారుడు, మలిదశ ఉద్యమ నేత మోరే భాస్కర్ మ్రతి బాధాకరమని ఆయన మరణం ఈ ప్రాంతానికి తీరని లోటని డెమోక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్ భద్రాద్రి జిల్లా కన్వీనర్ సీమకుర్తి రామకృష్ణ అన్నారు. శ్వాస సంబంధిత ఇబ్బందితో చికిత్స పొందుతు బుధవారం తుది శ్వాస విడిచిన మోరే భాస్కర్ పార్థివదేహానికి డీజేయూ నాయకులు సీమకుర్తి రామకృష్ణ, చెంగపొంగు సైదులు, అఫ్జల్ పఠాన్, కరాటే మొగిలి, వినోద్, కోటేష్ యాదవ్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు భద్రాద్రి జిల్లా నుంచి తెలంగాణ మలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా ఇక్కడ ప్రజలను ఉద్యమం వైపు మళ్లించడంలో ఆయన కీలకపాత్ర పోషించాడని, కేసిఆర్ వెంట నడిచి ఉద్యమ సమయంలో జైలు జీవితాన్ని కూడా గడిపారని, కేసీఆర్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు జరిపి జిల్లాలో ఉద్యమాన్ని నడిపించారన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా ప్రజాపాలన సంబరాలు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 4 (వార్తాప్రభ)**: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 జీడిమెట్ల డివిజన్,126 జగద్గిరిగుట్ట డివిజన్లలో ప్రజాపాలన సంబరాల్లో బుధవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ప్రజాపాలన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేత కొలన్ హన్మంతరెడ్డి నర్సారెడ్డి భూపతి రెడ్డి లతో కలిసి జెండా ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గంలోని పలువురు మున్సిపల్ సిబ్బందికి దుస్తుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజాపాలన ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్లనుందన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల అధ్యక్షులు, జిల్లా నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు అంతరాయం లేని నిరంతర విద్యుత్తును అందించాలి

- విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం
- విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు
- పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి

**తొర్రూర్ డిసెంబర్ 4 (వార్తా ప్రభ)**రైతులకు అంతరాయం లేని నిరంతర విద్యుత్ ను అందించాలని,విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు దృష్టి పెట్టాలని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. బుధవారం తొర్రూర్ మండల కేంద్రంలోని మిషన్ భగీరథ గెస్ట్ హౌస్ లో జరిగిన విద్యుత్ శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్తు సమస్యలను కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. లూజ్ లైన్ల సమస్య తీవ్రంగా ఉందని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. లూజ్ లైన్ సమస్యలు పరిష్కరించి మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ స్తంభాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించేందుకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా ఉండడంతో ప్రాణహాని జరుగుతుందని సమీక్షలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు..ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని తెలిపారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామస్థాయిలో విద్యుత్ అధికారులు రైతులతో కలిసి సమస్యను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రైతులకు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించి, రైతులకు నాణ్యమైన విద్యుత్ను అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ శాఖ సమీక్షలో పెద్దవంగర ఏఈ రాంబాబు, చిన్నబజారు ఏఈ మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆమ్యా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, నెహ్రూ నాయక్, విజయపాల్ రెడ్డి, గోపాల్, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్లు, వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.




వార్తా ప్రభ
హైదరాబాద్

# ప్రజాపాలన విజయోత్సవాలపై కళాయాత్ర



**వలిగొండ డిసెంబర్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు 20 24 లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరియు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులచే వలిగొండ మండల కేంద్రంలో ప్రజా పాలన కళాయాత్ర చేపట్టారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి, గృహ జ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు ప్రయాణం, మూసి ప్రక్షాళన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై యాదాద్రి జిల్లాలోని వలిగొండ మండలం, వలిగొండ రాజీవ్ చౌరస్తా , దాసిరెడ్డిగూడెం, మల్లెపల్లి, నాగారం గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం తమ ఆటపాటలతోని గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా టీం లీడర్ మా పల్లె శంకర్,రాచకొండ రంగన్న, పాశం రాములు,గుండెల లింగస్వామి,బోనాలు నరేందర్, మైసొల్ల సురేష్,యాట సంధ్య,పరంజ్యోతి,జగజ్ జ్యోతి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 4 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి డివిజన్ లోగల బోటానికల్ గార్డెన్స్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రజా విజయోత్సవంను పురస్కరించుకుని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ వారు ఏర్పాటుచేసిన వృక్ష పరిచయ క్షేత్రంలో భాగంగా "బోటానికల్ థీమ్ పార్క్ వర్చ్యువల్ వైల్డ్ లైఫ్ సఫారీ" , "ఫౌండేషన్ ఫర్ ఫారెస్ట్ , ఈకో టూరిజం డెవలప్మెంట్ ఆఫీస్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, దేవాదాయ , అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ,జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ మరియు తదితర డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.

# "మండల కేంద్రంలో పేకాట రాయుళ్లు ను అరెస్టు చేసిన పోలీసులు "



**అడ్డగూడూర్: డిసెంబర్ (వార్త ప్రభ)**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో పేకాట ఆడుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి వెల్లి పేకాట ఆడుతున్న పలువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు స్థానిక ఎస్సై నాగరాజు మాట్లాడుతూ పేకాట ఆడిన వారి వివరాలు గజ్జెల్లి రవి, మేకల చంద్రయ్య( ఇమ్మానియేల్) గూడెపు వెంకన్న, చిన్నం మహంకాళి, గూడెపు పరమేష్, మందుల నరసింహ, చెడిపల్లి అంజయ్య, ఎలిజాల దయాకర్ సామెల్, పేకాట ఆడుతుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వారి వద్ద నుండి 2500 రూపాయలు ఏడు సెల్ ఫోన్లు స్వాధీనం పరుచుకున్నట్లు ఎస్సై తెలిపారు. అడ్డగూడూరు మండల కేంద్రంలో మరియు వివిధ గ్రామాలలో ఎవరైనా పేకాట ఆడినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై నాగరాజు హెచ్చరించారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి-ఎస్ఐ వెంకటేశ్వర్లు

**నారాయణపేట డిసెంబర్ 04(వార్త ప్రభ)**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో వాహనదారులు, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ ఐ వెంకటేశ్వర్లు గారు తెలిపారు. బుధవారం రోజు ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనాలపై, షాపుల ముందల రాంగ్ పార్కింగ్ చేసిన వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 86 ఈ చలెన్స్ నమోదు చేసి 36,000/- రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో రహదారులపై షాపుల ముందల రోడ్లపై వాహనాలను నిల్పరాదని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని షాపుల యజమానులకు తెలిపారు.

# ఎడిటోరియల్

## సిక్కోలు వైసీపీలో సీనియర్ల రూట్ ఎటు ?

వైసీపీలో చాలా మంది నేతలు ఉక్క బోతతో ఉన్నారన్నది తెలిసిందే. పార్టీ ఓటమి చెంది ఆరు నెలల కాలం గడచింది. దాంతో అనేక మంది తమ రూట్ ఏంటో చూసుకుంటున్నారు. మరి కొందరు అయితే ఇంకా అదే అన్వేషణలో ఉన్నారు. వారు పేరుకు వైసీపీలో ఉన్నారు కానీ వేరే విధంగానే ఆలోచనలు సాగుతున్నాయని అంటున్నారు. ఈ క్రమంలో ఉత్తరాంధ్రా జిల్లాలలో రాజకీయంగా కీలకమైన ప్రాంతంగా ఉన్న శ్రీకాకుళంలో వైసీపీ పరిస్థితి ఎలా ఉంది అంటే సీనియర్ నేతలు పలువురు పూర్తిగా మౌనంగానే ఉంటున్నారు. అందులో ప్రధంగా చెప్పుకోవాల్సింది మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుది. ఆయన రాజకీయంగా రిటైర్మెంట్ తీసుకునే దశలోనే ఉన్నారు. కానీ ఆయన కుమారుడు ధర్మాన రామ మనోహర్ నాయుడు కోసమే ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. ఆయన వైసీపీలో ఉన్నారా లేరా అన్నది ఆయన అభిమానులతో పాటు వైసీపీ అధినాయకత్వానికి కూడా అర్థం కావడం లేదు అని అంటున్నారు. ఆయన అయితే సైలెంట్ గానే ఉంటున్నారు. పార్టీ ఆయనకు శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం బాధ్యతలు చూడాలని కోరిందని తెలుస్తోంది. అయితే ఆయన మాత్రం ఆలోచించి చెబుతాను అంటున్నారని ప్రచారంలో ఉంది. ఇక ధర్మాన తెలుగుదేశం పార్టీలో కానీ జనసేనలో కానీ చేరుతారు అని అంటున్నారు. ఈ విషయంలో మొదటి ప్రాధాన్యత తెలుగుదేశానికే ఇస్తారని అంటున్నారు. అయితే శ్రీకాకుళం జిల్లా రాజకీయాలను శాసిస్తున్న కింజరాపు కుటుంబీకులు ఈ విషయంలో ఎలా రియాక్ట్ అవుతారో అన్నది చూడాల్సి ఉంది అని అంటున్నారు. కింజరాపు ఫ్యామిలీ మొత్తం శ్రీకాకుళం టీడీపీని నడిపిస్తోంది. వారి అనుమతి లేకుండా ఏదీ జరగదు, రాజకీయంగా నాలుగు దశాబ్దాలుగా వేరు వేరు పార్టీలలో ఉంటూ కింజరాపు ధర్మాన కుటుంబాలు పోరాటం చేశాయి. అయితే తెర వెనక పరోక్ష సహకారాలు అవసరం అయినపుడు చేసుకున్నారని కూడా చెబుతారు. అవన్నీ వేరు ఒకే పార్టీలో ఇమడడం వేరు. ఏది ఏమైనా తన కుమారుడిని టీడీపీలో చేర్పించి 2029 ఎన్నికల్లో శ్రీకాకుళం ఎమ్మెల్యేగా టీడీపీ నుంచి పోటీ చేయించాలని ధర్మాన చూస్తున్నారు అని అంటున్నారు. ఆ దిశగానే ఆయన ఆలోచనలు సాగుతున్నాయని అంటున్నారు. ఇక మరో నేత మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అని అంటున్నారు. ఆయనను ఆముదాలవలస ఇంచార్జి బాధ్యతల నుంచి తప్పించారు. 1983 నుంచి ఈ రోజు దాకా ప్రతీ ఎన్నికలోనూ ఆముదాల వలస నుంచి పోటీ చేస్తూ వస్తున్న తమ్మినేనికి ఈసారి టికెట్ వైసీపీ ఇవ్వదా అన్నదే చర్చగా ఉంది. అక్కడ చింతాడ రవికుమార్ అనే కొత్త ముఖాన్ని తెచ్చి పెట్టారు. ఆయననే పనిచేసుకోమని పార్టీ ఆదేశించింది. దాంతో తమ్మినేని కూడా వైసీపీకి దూరం అవుతారు అన్న ప్రచారం సాగుతోంది. తన కుమారుడు తమ్మినేని చిరంజీవి నాగ్ కోసమే తమ్మినేని రాజకీయాల్లో కొనసాగుతున్నారు. అయితే ఆయనకు వైసీపీ ఈ విధంగా షాక్ ఇవ్వడంతో పెద్దాయన కూడా ప్లేట్ ఫిరాయిస్తారు అన్న టాక్ అయితే నడుస్తోంది. ఇక టీడీపీలో సొంత మేనల్లుడు కూన రవికుమార్ ఆముదాలవలస నుంచి ఎమ్మెల్యేగా ఉంటున్నారు. దాంతో ఆ పార్టీలో చేరడానికి చాన్స్ లేదని అంటున్నారు. దాంతో జనసేన వైపు తమ్మినేని చూస్తారా అన్న చర్చ అయితే సాగుతోంది. ఈ విధంగా ఇద్దరు ఉద్ధండులు లాంటి సీనియర్ నేతలు వైసీపీకి ఒకే టైంలో దూరం అయ్యేలాగా ఉన్నారని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## కొణిజేటి రోశయ్య వ్యక్తిత్వం మహోన్నతం, ఆలోచనలు ఎందరికో ఆలోచనలు ఎందరికో ఆచరణీయం

### ఏల్చూరి బాలకొండలరావు



**కనిగిరి డిసెంబర్ 4 వార్తా ప్రభ ప్రతినిధి** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, రాజకీయ ఘనపాటి కొణిజేటి రోశయ్య అని పామూరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ ఏల్చూరి బాలకొండలరావు అన్నారు. బుధవారం ఆయన వర్ధంతి సందర్భముగా ఏల్చూరి బాలకొండలరావు మాట్లాడుతూ చీరాల శాసనసభ్యులుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన రోశయ్య అసెంబ్లీలో వరుసగా ఏడుసార్లు, మొత్తం 15 సార్లు ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రిగా రికార్డ్ సృష్టించారన్నారు. రోశయ్య తమిళనాడు, కర్ణాటక రాష్ట్ర గవర్నరుగా సేవలందించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మండలి లో సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవం ఆయనకొక్కడికే సొంతం అన్నారు. రోశయ్య వ్యక్తిత్వం, మహోన్నతం, ఆయన ఆలోచనలు ఎందరికో ఆచరణీయం, ఆయనతో ఉన్న జ్ఞాపకాలను ఏల్చూరి బాలకొండలరావు నెమరేసుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

## ఆకుల శ్రీనివాస్ ని పరామర్శించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పుత్ర వియోగంతో బాధపడుతున్న సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ ను రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శించి ఓదార్చారు. బుధవారం భవానిపురంలోని ఆకుల శ్రీనివాస్ స్వగృహానికి వచ్చిన పెద్దిరెడ్డి తొలుత స్వర్గీయ డాక్టర్ ఆకుల రాజకుమార్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆకుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. ఆ భగవంతుడు ఆకుల శ్రీనివాస్ కు, ఆయన కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. అలాగే ఆకుల శ్రీనివాస్ కుమార్ ను మాజీ శాసనసభ్యులు సామినేని ఉదయభాను,మాజీ మేయర్ తాడి శకుంతల, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యేమినేని వెంకట రమణ, కోస్తా ప్రభ ఎడిటర్ ప్రసాద్ బాబు, కార్పొరేటర్లు యరెడ్ల ఆంజనేయ రెడ్డి, ఎండీ ఇర్ఫాన్, కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ అడపా శేషు, మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్, వైయస్ఆర్ పార్టీ నాయకులు పొదిలి చంటి బాబు, అల్లం పూర్ణ, మేళం చిన్న తదితరులు పరామర్శించారు.



## ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు ని కలిసిన ఎబివిపి బృందం



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ విజయవాడ శాఖ ఆధ్వర్యంలో విద్యా శాఖ లో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు ని కలిసి వినతి పత్రంఅందించారు..ఈ సందర్భంగా ఎబివిపి స్టేట్ జాయింట్ సెక్రటరీ యాగంటి వెంకట గోపి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసినటువంటి తప్పిదాలను గుర్తించిన యువత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు బహిర్గతమే విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ విద్యాశాఖ కన్నా కూడా ఇతర శాఖలపై ఎక్కువ మక్కువ చూపడం అభినందనియమే... విద్యా చౌకర్యాల్లో లోపాలు ఇబ్బందులు విద్యార్థులను కష్టాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి ఎంతో మంది విద్యార్థులు డిగ్రీలు పూర్తిచేసుకుని నిరుద్యోగులుగా ఉద్యోగాలు లేక రోడ్డుపైన రావాల్సిన పరిస్థితి రాకుండా త్వరగా ఈ సమస్యలపై పరిష్కారం చూపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కన్వీనర్ వరుణ్ ఈస్ట్ కన్వీనర్ జయప్రకాష్ సిటీ జాయింట్ సెక్రెటరీ వసీం పాల్గొన్నారు.

## దివంగత మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ దివంగత కొనిజేటి రోశయ్య మూడవ వర్ధంతి సందర్భంగా వైయస్ అర్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ పశ్చిమ వైసీపీ నాయకులు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. నియోజకవర్గ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైయస్ అర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద గల త్రిమూర్తి చౌక్ లోగల కొనిజేటి రోశయ్య విగ్రహం వద్ద రోశయ్య గ మూడవ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ళ విధ్యాదరరావు, వైసిపి పశ్చిమ కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయ రెడ్డి, బాపతి కోటిరెడ్డి, శిరంశెట్టి పూర్ణచంద్రరావు, షేక్ హయత్, తడితర వైసిపి నాయకులు కొనిజేటి రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కొనిజేటి రోశయ్య ఈ రాష్ట్రానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా ఆర్యవైశ్య వివిధ విభాగల అధ్యక్షులు గుడిపాటి కిషోర్, ఎండూరి కిషోర్, బొర్రా మల్లేశ్వరరావు, గ్రంధి రమేష్ బుజ్జి, వక్కలగడ్డ కుమార్, శేగు వెంకటేశ్వరరావు, బత్తుల పాండు, కామళ్ల జోజి, మద్దు బాలు, కోటా సుదర్శన్, గోలగాని శ్రీనివాసరావు, గురుమూర్తి రెడ్డి, దుర్గా భవాని, రాజకుమారి రెడ్డి, నక్క ప్రభుదాస్, గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 7 వ తేదీన ఎమ్ కే బేగ్ పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగును పెద్ద ఎత్తున జరపాలని నిర్ణయం"




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ఈ నెల 7 వ తేదీన పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగు ను పెద్ద ఎత్తున జరపాలని నిర్ణయించినట్లు అజిత్ సింగ్ నగర్ లోని ఎమ్. కె . బేగ్ మున్సిపల్ స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ చైర్మన్ టి. సుధారాణి, కన్వీనర్ ఎమ్. ఎస్. ఇమామ్ బాషా తెలిపారు. బుధవారం ఉదయం స్కూల్ లో హెచ్. ఎమ్.ఎమ్. ఎస్. ఇమామ్ బాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొని వివిధ కమిటీలు ఏర్పాటు చేసుకుని సమన్వయంతో పనిచేయాలని, ప్రజా ప్రతినిధులను, స్వచ్ఛంద సంస్థలవారిని, ఇంతకు ముందు పాఠశాలలో చదువుకున్న పాత విద్యార్థులను, అందరు తల్లి తండ్రులను ఆహ్వానించాలని, పెరెంట్స్ కు వివిధ పోటీలను నిర్వహిస్తామని బాషా చెప్పారు. హాజరైన తల్లి తండ్రులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు, సుధారాణి, ఇమామ్ బాషా చెప్పారు. తల్లి తండ్రుల, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో పాఠశాల లను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ మీటింగ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు, దీనిని జయప్రదం చేయడానికి అందరూ సహకరించాలని ఇమామ్ బాషా కోరారు.

## అయ్యప్ప స్వామి మలాదారణ,భవానీ మాలదారణ భక్తులకు నిత్య అన్న ప్రసాదం అందజేత

■ ప్రజల్లో భక్తి భావాలు పెంపొందించడాని అన్న ప్రసాద కార్యక్రమాలు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడానికి అన్న ప్రసాద కార్యక్రమాలు దోహదం చేస్తాయని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక పశ్చిమ నియోజకవర్గం 48వ డివిజన్ చిట్టీనగర్ సొరంగం రోడ్డులో తొత్తడి రాజు ఆధ్వర్యంలో జరుగుతున్న భవానీ, శివ,అయ్యప్ప స్వామిల అన్నదాన కార్యక్రమం 15వ రోజు బుధవారం విజయవంతం గా సాగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యేమినేని వెంకట రమణ, కోస్తాప్రభ దినపత్రిక ఎడిటర్ ప్రసాద్ బాబు లు పాల్గొన్నారు. పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప, భవానీ మాలా ధారణ భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు ముందుకు వచ్చి అన్న ప్రసాద కార్యక్రమం విజయవంతం చేయడం అభినందనీయమని కార్యక్రమం నిర్వాహకులు తొత్తడి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో నెర్జి మన్మధరావు, రాళ్లపూడి సాంబ, మాదిరెడ్డి విజయకుమార్, యిల్లిపిల్లి రవి, వాండ్రాసి శివ, తొత్తడి రాకేష్, తొత్తడి సాయి తదితరులు పాల్గొన్నారు..



## రైతుల సమస్యలపై కలెక్టర్ కు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వినతి పత్రం



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 04 (వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామానికి చెందిన రైతుల సమస్యలపై మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశ ను కలసి వినతి పత్రం సమర్పించారు. విజయవాడలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను. ఎమ్మెల్యే బుధవారం ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా రైతులకు సంబంధించిన సమస్యలతోపాటు, వాటి వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పలు బహిరంగ ప్రయోజనాల గురించి కలెక్టర్ కు సమగ్రంగా వివరించారు. వారి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అన్నదాతల సమస్యలను ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గుంటుపల్లి గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## శ్రీ యోగి నారేయణ స్వామి మఠం సన్నిధిలో ఆకుపాటి దంపతులు





**కనిగిరి డిసెంబర్ 4 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ ఎంపీటీసీ సభ్యులు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు, పామూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుపాటి వెంకటేష్ దంపతులు బుధవారం కర్ణాటక రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ యోగి నారేయణ స్వామి మఠంను సందర్శించి ప్రత్యేకం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మఠం నిర్వాహకులు ఆకుపాటి దంపతులను ఘనంగా శేష వస్త్రంతో సన్మానించి, వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు, స్వామివారి జీవిత చరిత్ర పుస్తకాన్ని వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ శ్రీ యోగి నారేయణ స్వామి మఠం ను సందర్శించడం, పూజలు నిర్వహించడం, స్వామివారి జీవిత చరిత్రను అర్చకుల ద్వారా తెలుసుకోవడం మహద్భాగ్యాన్ని కలిగించిందని అన్నారు. స్వామివారి చల్లని దీవెనలు ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్టు ఆకు పాటి తెలిపారు.

## సుజనా చౌదరి ఔదార్యం.. మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ఆదేశాలతో 46 వ డివిజన్ మార్కుపేటలో గుండెపోటుతో మరణించిన వంగూరి జార్జ్ (75) కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది, కూటమి నాయకులతో కలిసి బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. నిరుపేద అయినటువంటి వంగూరి జార్జ్ కుటుంబానికి మట్టి ఖర్చులు నిమిత్తం సాయం అందజేయాలని 46 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు ధీటి ప్రభుదాస్, గుర్రంకొండ సుజనా దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే సాయం అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యకర్తలకు ఎన్డీఏ కూటమి అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే సుజనాకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. బిజెపి కోశాధికారి ఆవ్వారు బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## కిశోరి బాలికల వికాసం అత్యంత ఆవసరం.

### సఖి సెంటర్ అడ్మిన్ షాహనాజ్






**కలువాయి,డిశంబర్ 04 (వార్తాప్రభ)** సమాజ శ్రేయస్సుకు కిశోరి బాలికల వికాసం అత్యంత ఆవసరమని సఖి సెంటర్ అడ్మిన్ షాహనాజ్ అన్నారు. నెల్లూరు జిల్లా కలువాయి జడ్పీ హై స్కూల్ లో కిశోరి బాలికల వికాసం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సిడిపివో సునంద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సఖీ సెంటర్ అడ్మిన్ షాహనాజ్ మాట్లాడుతూ ఆడపిల్లలకు 11 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల మధ్య వయసు అత్యంత విలువైనదని ఈ సమయంలో వారు శారీరకంగా మానసికంగా ఎదిగేందుకు సమాజం పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె తెలిపారు. సోషల్ మీడియా సినిమాల ప్రభావం బారిన పడకుండా ఆడపిల్లలను సమాజంలో అన్ని రంగాల్లో రాణించేందుకు నిర్దిష్ట లక్ష్యాల వైపు వారిని నడిపించాలని పిలుపునిచ్చారు. ఆడపిల్లల భద్రత, రక్షణకు అందరూ సమష్టిగా కృషి కృషి చేయాలన్నారు. ఇతర వ్యాపకాల పట్ల ఆకర్షితులు కాకుండా సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలను, మంచి చెడులను వారికి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సఖి కేసు వర్కర్ శారద, పారామెడికల్ లీలావతి, అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరమ్మ, పద్మ, స్కూల్ హెచ్ఎం అబ్బాస్ అలీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీకి వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలో భాగమే అజ్మీర్ దర్గా వివాదం

■ ముస్లింలను రెచ్చగొట్టి అలజడి సృష్టించాలన్న అరాచక శక్తుల పన్నాగమా....? ■ అజ్మీర్ దర్గా హిందూ ముస్లింల మత సామరస్యానికి ప్రతీక ■ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అహెలే సున్నత్ జమాత్ కో కన్వీనర్ అల్తాఫ్ బాబా



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 04(వార్తా ప్రభ ప్రతినిధి):**–మన ప్రధాని మోడీ మరియు అమిత్ షాలను గద్దె దించేయడానికి అంతర్గతంగా ఏమైనా కుట్ర జరుగుతుందా? అందులో భాగంగానే అజ్మీర్ దర్గా వివాదం జరుగుతుందని అనుమానం వ్యక్తం చేశారు అహలే సున్నతుల్ జమాత్ రాష్ట్ర కో కన్వీనర్ అల్తాఫ్ బాబా. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్వయంగా శివలింగాల పేరుతో వివాదాలు చేయొద్దు అని, బాబ్రీ మసీదు మాత్రమే తమ లక్ష్యమని, దానిని అడ్డం పెట్టుకొని ప్రతి మసీదు, దర్గా కింద శివలింగాలు ఉన్నాయని వివాదాలు సృష్టించొద్దని చెప్పినా కావాలని కొన్ని దుష్టశక్తులు ప్రశాంతమైన వాతావరణానికి భంగం కలిగించే విధంగా ముస్లిం సామాజిక వర్గాన్ని రెచ్చగొడుతున్నారంటే భారీ ఎత్తున ఏదో కుట్ర దాగి ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అన్నారు. మూడోసారి ప్రధానమంత్రి పీఠం ఎక్కి విజయ పథంలో ఉన్న నరేంద్ర మోడీకి ఈ గొడవల సాకు చూపించి యోగి గారిని ప్రధాని చేయాలా? కుట్ర ఏమైనా దాగి ఉందా? అన్నారు. 850 సంవత్సరాల చరిత్ర కలిగి భారతదేశంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన అజ్మీర్ దర్గా ఖాజా గరీబ్ నవాజ్ దర్గాను వివాదాస్పదం చేయటం ఎంతోమంది హిందూ ముస్లిం భక్తుల మనో భావాలు దెబ్బతీయటమే అవుతుంది. ప్రశాంతమైన భారతదేశంలో రోజుకో వివాదంతో ముందుకు వెళుతున్న అరాచక శక్తుల ఉద్దేశం ఏమిటో అర్థం కాని పరిస్థితిలో ఉంది.... రామరాజ్యం అంటే అందరూ సుఖంగా సంతోషంగా ప్రేమాభిమానాలతో శాంతి సౌభాగ్యాలతో జీవించడమే కదా! రాక్షసత్వాన్ని పెంచి పోషించి రోజుకో వివాదంతో ముందుకు వెళ్తున్న దుర్మార్గమైన చర్యలకు ఏదో విధంగా ముస్లింలను రెచ్చగొట్టి అలజడి సృష్టించాలనుకుంటున్న అరాచక శక్తుల పతనం అజ్మీర్ దర్గాతో మొదలవడం ఖాయం. అజ్మీర్ దర్గా హిందూ ముస్లింల మత సామరస్యానికి ప్రతీక భారతీయుల విశ్వాసాలకు దేశం గర్వించదగ్గ జగద్గురువులు మహనీయులు ఖాజా గరీబ్ నమాజ్ దేశానికే గర్వకారణం. దేశ ప్రజలందరూ అరాచక శక్తులు చేస్తున్న దుశ్చర్యను అందరూ ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా పాలనలో పేదవాడి సొంతింటి కల సాకారం

■ లబ్ధిదారుల ఎంపికకు రంగం సిద్ధం ■ పారదర్శకంగా ఎంపికకు మొబైల్ యాప్ ■ రేపు (5వ తేదీ) గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణ ■ 6వ తేది నుంచి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ■ ప్రతి మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ■ రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాదు, డిసెంబర్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణలో నిరుపేదలు ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న పేదవాడి సొంతింటి కల సాకారం కానుంది. బడుగు బలహీన వర్గాల మహిళలు ఆత్మ గౌరవంతో బతకాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో నీడలేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు లబ్దిదారుల ఎంపికకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇండ్ల పథకం అమలుకు ఉన్న అవరోధాలను అధిగమిస్తూ అమలుకు అవసరమైన కార్యాచరణను వేగవంతం చేసిందని రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. "ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం, కాంగ్రెస్ అంటే ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ పేటెంట్. ఈ రోజు కూడా రాష్ట్రంలో ఏ గ్రామానికి పోయినా, ఏ తండాకు పోయినా, ఏమారుమూల ప్రాంతానికి పోయినా ఇందిరమ్మ ఇళ్ళే కనబడతాయి. ఈ ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలు ఒక వంతు అయితే, మేం కట్టించే ఇందిరమ్మ ఇళ్లు మరో వంతు. మేం గర్వంగా చెబుతున్నాం ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించి ఇస్తామని చెబుతున్నాం. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండేలా ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా రాజకీయ ప్రమేయానికి తావు లేకుండా అర్హులైన వారిని ఎంపిక చేయడానికి వీలుగా మొబైల్ యాప్‌ను రూపొందించాం. ఈ యాప్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం నాడు ఆవిష్కరించనున్నారు. లబ్దిదారుల ఆర్థిక మరియు ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి స్వరూపం, కుటుంబ సభ్యుల వివరాలు, ఇంటి నిర్మాణానికి సంబంధించిన భూమి వివరాలు వంటి అంశాలు ఈ యాప్ లో ప్రధానంగా ఉండనున్నాయి. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వీలుగా ప్రతి గ్రామం, వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను ఏర్పాటు చేశాం.

**ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు** దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఒక్కో ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. మహిళా పేరు మీద ఇండ్లు మంజూరు చేస్తున్నాం. ఈ ఇండ్లకు నాలుగు దశల్లో లబ్దిదారులకు చెల్లింపులు చేస్తాం. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్దిదారుని బ్యాంకు ఖాతాలో జమ చేస్తాం. ఈ పథకం కింద నిర్మించే ఇండ్లు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణం, వంటగది, టాయిలెట్ సౌకర్యాలను కలిగి ఉంటాయి. గత ప్రభుత్వంలో ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండేది. ఇప్పుడు ఆవ్యవస్థను రద్దుచేసి లబ్దిదారులే ఇళ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పిస్తున్నాం. లబ్దిదారులు తమ సౌలభ్యాన్ని బట్టి 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా నిర్మించుకోవచ్చు. రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణాలను చేపడతాము.

**ఎన్నికల హామీకి కార్యరూపం** ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవత్సరాలలో దశల వారీగా సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు ప్రభుత్వం పూనుకుందిమొదటి విడతలో భాగంగా ఈ ఏడాది నియోజకవర్గానికి 3500 నుంచి 4000 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల ఇండ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొదటి విడతలో నివాస స్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, రెండో దశలో ప్రభుత్వమే నివాస స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది. వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాథలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కర్మాచారులకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నాం.

**హౌసింగ్ శాఖ పునరుద్ధరణ** పేదలకు ఇండ్లు నిర్మించే హౌసింగ్ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఆ విభాగాన్ని మూసివేసి ఉన్న ఉద్యోగులను ఇతర శాఖలలో విలీనం చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క అడుగు వేస్తూ ఈ శాఖను పునరుద్ధరించి లబ్దిదారుల ఎంపిక నుంచి ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణ వరకు అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంది. 296 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా హౌసింగ్ కార్పొరేషన్‌ను బలోపేతం చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో ఆ నాటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో 2006-2007లో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించింది. తెలంగాణ ప్రాంతంలో 2006-2007 నుంచి 2014 వరకు 23,85,188 ఇండ్లను మంజూరు చేయగా 19,32,001 ఇండ్లను పూర్తి చేసింది. 4,53,187 ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉండగా బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసిందని అన్నారు.

# కళ్ళుండి అభివృద్ధిని చూడలేని కబోదులు వైసిపి నేతలు

**కోడూరు, డిసెంబర్ 4 (వార్త ప్రభ) :** కళ్ళుండి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేని కబోధులు లాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు అవాకులు చవాకులు పేలుస్తున్నారని కోడూరు మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కోడూరు ప్రధాన సెంటర్లో కూటమి నేతల ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అధ్వారంలో గడిచిన ఆరు నెలల్లో కోట్లాది రూపాయల నిధులతో డ్రైనేజీ, పంట కాలువల పూడికతీతలు, సిసి రోడ్ల నిర్మాణం చేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంటే వాటిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మండలి కుటుంబం పై విమర్శలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కళా సుస్థిరతకు ప్రభుత్వ పరంగా పూర్తి మద్దతు

**–సమష్టి కృషితో కొండపల్లి బొమ్మ కళకు పునర్వైభవం తెద్దాం – తెల్ల పొణికి కొరత సమస్య పరిష్కారానికి జాయింట్ కమిటీ – జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 04(వార్తా ప్రభ ప్రతినిధి):**– తెలుగు నేల సంప్రదాయ కళా ఔన్నత్యానికి కొండపల్లి బొమ్మలు చిహ్నమని.. సమష్టి కృషితో కొండపల్లి బొమ్మ కళకు పునర్వైభవం తెద్దామని, కళా సుస్థిరతకు ప్రభుత్వ పరంగా పూర్తి మద్దతు ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్డీఏ, డ్వామా, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి కొండపల్లి బొమ్మల కళాకారుల సహకార సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. బొమ్మల తయారీకి ముడిసరుకు అయిన తెల్ల పొణికిని పరిశీలించడంతో పాటు కళాకారులు అద్భుత నైపుణ్యంతో చెక్కను అందమైన బొమ్మగా తీర్చిదిద్దుతున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశా మీడియతో మాట్లాడారు. దేశ, విదేశాల్లో ప్రత్యేక గుర్తింపున్న కొండపల్లి బొమ్మలకు డిమాండ్‌తో పాటు మార్కెటింగ్ అవకాశాలు బాగున్నప్పటికీ బొమ్మ తయారీకి అవసరమైన తెల్ల పొణికి లభ్యత సమస్యగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో తెల్ల పొణికి నర్సరీ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ఆదేశాలున్నాయన్నారు.



తెల్ల పొణికి లభ్యతను పెంచేలా ఫారెస్టు, డీఆర్డీఏ, డ్వామా తదితర శాఖల సమన్వయంతో కృషిచేయనున్నట్లు తెలిపారు. సమస్య పరిష్కారానికి వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక జాయింట్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఒకవైపు అటవీ నిబంధనలను పాటిస్తూనే మరోవైపు తెల్ల పొణికి కళాకారులకు అందుబాటులో ఉండేలా పటిష్ట ప్రణాళికతో చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. కళను ప్రోత్సహించి, సంప్రదాయ కళా సంపదను భావితరాలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డ్వామా పీడీ ఎ.రాము, డీఎఫ్‌వో జి.సతీష్, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఘంటసాల జయంతి




**మచిలీపట్నం డిసెంబర్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి)** 100 చిత్రాలకు పైగా సంగీత దర్శకత్వం వహించి, 8 వేల పాటలు పైగా వివిధ భాషలలో సినిమా పాటలు పాడి రికార్డు సృష్టించిన స్వర్గీయ ఘంటసాల ఇప్పటికీ ఎప్పటికీ ప్రజల హృదయాలలో చిరస్మరణీయులే. స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు గానామృతం జన్మజన్మలకు మరువలేనిది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు, కొనకళ్ళ జగన్నాథ రావు (బుల్లయ్య)... గాన గాంధర్వుడు స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు 102 వ జయంతి సందర్భంగా మచిలీపట్నం మెయిన్ రోడ్డు ప్రధాన పార్కు ప్రక్కన గల స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహానికి పలువురు ఘంటసాల అభిమానులు పూలమాలలు వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కొద్దిసేపు మౌనం పాటించి, స్వర్గీయ ఘంటసాల పాటలను గుర్తు చేసుకుని స్వీట్స్ పంపిణీ చేసుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు, కొనకళ్ళ జగన్నాథ రావు (బుల్లయ్య) మీడియాతో మాట్లాడుతూ. స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు ఎంత గొప్ప స్థితికి చేరుకున్న తనను ఆదరించిన వారిని మరువలేదు అని, స్వర్గీయ ఘంటసాల ఎన్నడు మరొకరిని నొప్పించేవారు కాదని, కోరిన వారికి కాదనక సహాయం చేసిన గొప్ప మనసున్న వ్యక్తి స్వర్గీయ మన ఘంటసాల వెంకటేశ్వరరావు అన్నారు. 100 చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించి, ఎనిమిది వేల పాటలకు పైగా వివిధ భాషలలో సినిమా పాటలు పాడి చరిత్ర సృష్టించిన మహనీయుడు స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు అన్నారు. స్వర్గీయ మన ఘంటసాల దేవతల పైన, దేశభక్తి పైన పాడిన పాటలు ఇప్పటికీ, ఎప్పటికీ మరిచిపోలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో రోల్డ్ గోల్డ్ అధినేత, జి. రామబ్రహ్మం, బ్రాహ్మణ సంఘం నాయకుడు, పి. వి. ఫణి కుమార్, బిజెపి నాయకుడు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, ఎం. సుబ్రమణ్యం, తోట కామేశ్వరరావు, శ్రీమతి లంకి శెట్టి నీరజ, బడుగు ఉమాదేవి, వి ఎస్ ఎస్ ఆర్ శర్మ, డి ఎస్ ఆర్ సుశీలరావు, కొండా ప్రసాద్, బి. అయోధ్య రామయ్య తదితరులు పాల్గొన్నారు..

# గ్రామపంచాయతీ వారు అయ్యప్ప దేవాలయానికి ఇచ్చిన నోటీసు వెనక్కి తీసుకోవాలి

**మాల ధరించిన స్వాములు కోడూరు ప్రధాన రహదారి వెంబడి ర్యాలీ...**

**ఖాళీ స్థలాన్ని అయ్యప్ప దేవాలయానికి కేటాయించాలని వినతి**



**కోడూరు, డిసెంబర్ 3 (వార్త ప్రభ) :** కోడూరు గ్రామపంచాయతీ వారు అయ్యప్ప స్వామి దేవాలయం నకు ఇచ్చిన నోటీసు వెనక్కి తీసుకోవాలని, దేవాలయం ముందు ఖాళీగా ఉన్న స్థలాన్ని గ్రామపంచాయతీ వారు దేవాలయానికి భక్తుల సౌకర్యార్థం కేటాయించాలని, కోడూరు మండలంలో మాల ధరించిన వందలాది మంది స్వాములు కోడూరు ప్రధాన రహదారి వెంబడి ర్యాలీ నిర్వహించారు. మంగళవారం అయ్యప్ప దేవాలయం వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి బండే శేషగిరిరావుకు, కోడూరు మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ శ్రీను నాయక్ కు విన్నతి పత్రం అందించారు. ఈసందర్భంగా కోడూరు ఒకటో వార్డులోఉన్న అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ స్థలం ఎదురుగ గ్రామపంచాయతీ వారి రహదారికి మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో బహిరంగ మరుగుదొడ్లను నిరుపయోగంగా ,ముళ్ళ పొదలతో, పిచ్చి మొక్కలతో నిండి ఉండేవని, వాటిని తొలగించమని గ్రామపంచాయతీ పెద్దలు దేవాలయ కమిటీ వారు కోరగావాటిని తొలగించేందుకు05/10/ 1998 తీర్మానం చేసి ఉన్నారని తెలిపారు. అప్పటి నుండి దేవాలయ నిర్మాణ అనంతరం సుమారు 24 సంవత్సరాలగా అయ్యప్ప స్వామి దేవాలయ ఆధ్వర్యంలోనే ఆ స్థలం ఉన్నదని తెలిపారు. ఆ స్థలం పల్లంగా ఉండి వర్షాకాలం ఇబ్బందికరంగా ఉండటంతో భక్తుల సౌకర్యార్థం సదరు స్థలంలో మేరకు తోలి చుట్టూ మెరకపోకుండా బేస్మెంట్ వేసి ఫ్లోరింగ్ వేయటం జరిగిందన్నారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ వారు దేవాలయమునకు ఆ మేరకు తొలగించాలని ఇచ్చిన నోటీసు వాస్తవ పరిస్థితులకు ,ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నందున, ఆ నోటీసును వెనక్కి తీసుకోవాలని భక్తులు ముక్తకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బడే భావనారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మూరు శ్రీను గురు స్వామి, కమిటీ సభ్యులు మాల ధరించిన స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ హిందువులపై వెంటనే దాడులు ఆపాలి

**కదం తొక్కిన కరీంనగర్ హిందూ ఐక్యవేదిక**

**కరీంనగర్ లో భారీ ర్యాలీ.. కలెక్టరేట్ ఎదుట నిరసన**

**కరీంనగర్,డిసెంబర్ 04(వార్తా ప్రభ ప్రతినిధి):** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న నిరంతర దాడులను నిరసిస్తూ కరీంనగర్ హిందూ ఐక్యవేదిక బుధవారం రోజున భారీ నిరసన, ఆందోళన కార్యక్రమం చేపట్టింది. వేలాదిగా తరలివచ్చిన అశేష హిందూ జన సమూహం తో కరీంనగర్లోని గోపికృష్ణ ఫంక్షన్ హాల్ నుండి ప్రారంభించిన నిరసన ర్యాలీ పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా బంగ్లాదేశ్ హిందువులను కాపాడండి, రక్షించండని ప్లకార్డులను ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ వద్ద పీఠాధిపతులు, హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులు ఏం పాపం చేశారని దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ లో ప్రజాస్వామ్యం లేదని, హిందువులకు రక్షణ కల్పించమని అడిగినందుకు ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ను జైల్లో వేశారని, ఆయనకు అండగా నిలిచిన వారిపై దాడులు చేస్తు మారణ హోమం సృష్టిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ లో ఇస్లామిక్ తీవ్రవాదుల దాడులు రోజురోజుకీ అధికమయ్యాయన్నారు. హిందువులు, ఇతర మతపరమైన మైనార్టీలపై నిరంతరం దాడులు ,హత్యలు, దోపిడీలు, మహిళలపై అమానవీయ వేధింపులు పెరిగిపోతున్నాయని, ఇవి తీవ్రమైన ఆందోళనకరమైన విషయమని, దీన్ని హిందూ ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ హిందువులు స్వీయ రక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో తమ గళాన్ని ఎత్తినప్పుడు , వారి గళాన్ని అణచివేయడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం దుర్మార్గ ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో బంగ్లాదేశ్ లో వరదలోస్తే ఎవరి మతం ఏంటనేది చూడకుండా అన్నం పెట్టిన ఇస్కాన్ పై బంగ్లాదేశ్ నియంత ప్రభుత్వం అణిచివేత ధోరణి అవలంబిస్తుందన్నారు. అందులో భాగంగానే ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ను జైల్లో వేసి ఇబ్బంది పెడుతుందన్నారు. స్వామీజీకి అండగా నిలిచిన వారిపై ఉక్కు పాదం మోపుతుందన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బంగ్లాదేశ్ ఇప్పటికైనా హిందూ మైనార్టీలపైన జరుగుతున్న దాడులను నివారించడానికి అన్ని విధాలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ హిందువులకు విశ్వ మానవాళి అండగా నిలబడి సంఘీభావాన్ని వ్యక్తపరచడం అత్యవసరమన్నారు. బంగ్లాదేశ్ మైనారిటీ హిందువుల రక్షణ కోసం, అక్కడి ప్రజలకు అండగా నిలవడానికి, నైతిక మద్దతు అందించడానికి హిందూ ఐక్యవేదిక నిరంతర ప్రయత్నం చేస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా భారత రాష్ట్రపతికి వినతి పత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా కన్వీనర్ అనుమండ్ల రాజిరెడ్డి, కో కన్వీనర్లు డా . రమణాచారి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, రామ్ కిరణ్, పి .కిషన్, కిరణ్ సింగ్, ఆది శ్రీనివాసరావు, పీఠాధిపతులు శ్రీశ్రీ సనక సనంద స్వామీజీ, పురాణం మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని వారధి కట్టిన సైన్యంలా తయారు కావాలి

**సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామీజీ**

**జగిత్యాల,డిసెంబర్ 04(వార్తా ప్రభ ప్రతినిధి):** రీల్ హీరోలం కాదు.. రియల్ హీరోలుగా ఒక కృష్ణ దాసుగా, ఒక అర్జునునిగా, శ్రీరాముని వారధి కట్టిన సైన్యంలా తయారు కావాలనిసత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామీజీ పిలుపు నిచ్చారు.. బుధవారం జిల్లా కేంద్రంలో హిందూ ఏకత ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లో కృష్ణ దాస్ ను అరెస్ట్ నిరసిస్తూ విశేష సంఖ్యలో వివిధ ధార్మిక కుల సంఘాల, ఆధ్యాత్మిక సంఘాలసంయుక్తంగా నిరసన ర్యాలీలో చేపట్టారు. ఈ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రామాయణంలో సాక్షాత్తు విష్ణుమూర్తి అస్త్రం పట్టి అమ్మవారిని కాపాడుకోగలిగాడని మహాభారతంలో శ్రీకృష్ణ పరమాత్మ యుద్ధం చేయడానికి అర్జునుడికి ధైర్యం కల్పించి యుద్ధం చేయించి ధర్మం కాపాడాడని రామాయణ భారతాలను ఉటంకించారు. కేవలం ఆలయాలకు వెళ్లడమే హిందుత్వం కాదు, బొట్టు పెట్టుకుంటే హిందువులం కాదు, పూజా క్రతువులు చేస్తే హిందువులం కాదు ,మనం వెళ్లే ఆలయానికి ఇబ్బంది వస్తే తన కుటుంబంతో సహా కలసి పోరాడుతానని ఎవడైతే ఆలయాన్ని కూల్చిన వాడిని కనపడకుండా చేస్తానను అనే ధైర్యం హిందువులకు రావాలని ఆయన అన్నారు. ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానంలో అపవిత్రం చేశారని అదేవిధంగా ఏపీలో ఎన్నో దేవాలయాలు కూల్చివేశారని ఇప్పటికే ఎన్నో ఆలయాలు ధ్వంసం అయ్యాయని మనం కలిసి ఏకం కాకపోతే మన పక్కన ఉండే వాడే శత్రువుగా మారుతాడు అని అన్నారు. మనోధైర్యాన్ని చూపిద్దామా ? అని పలుమార్లు ప్రశ్నించారు. నిజామాబాదులో తమ ఆశ్రమానికి చుట్టుపక్కల హిందూ వేతరుల వల్ల తమకు ఇబ్బంది కలిగిందని అక్కడి తమ ఆశ్రమాన్ని అమ్ముకోవాల్సిన దుర్గతి గమనిస్తే మనది హిందూ దేశమేనా? అన్న సంశయం కలుగుతుందని అన్నారు. ధర్మం నిలబెట్టాల్సిన అవసరం లేదా ?అని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ లో కృష్ణ దాస్ అరెస్టుపై ఇస్లామిక్ తీవ్రవాదుల కుట్ర అని కృష్ణ దాసుకు న్యాయ సహాయం చేస్తామని ముందుకు వచ్చిన న్యాయవాదిపై దాడి చేయడం శోచనీయమన్నారు.. బంగ్లాదేశ్ స్వదేశంగా అవతరించడానికి భారత ప్రభుత్వం ,భారత సైన్యం ఎంతో త్యాగం చేసిందని తాము సెక్యులర్ వాదులుగా ఉంటామన్న బంగ్లాదేశ్ నేడు మతరాజ్యంగా మార్చడానికి హిందువులపై, దేవాలయాలపై దాడులు చేస్తున్నట్లు తెలుస్తుందని అన్నారు. మన దేశ ప్రభుత్వం అంతర్జాతీయంగా ఒత్తిడి తెచ్చి బంగ్లాదేశ్ లోని హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

# బాబోయ్.. ప్రభాస్ మూవీ గురించి త్రిష!



వయసు 40 సంవత్సరాలకు పైగా ఉండి, ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చి 20 సంవత్సరాలకు పైగా పూర్తి చేసుకున్న త్రిష ఇంకా కోలీవుడ్, టాలీవుడ్‌లో పెద్ద హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోంది. బాలీవుడ్‌లో అతి కొద్ది మంది హీరోయిన్స్ మాత్రమే ఇలా లేటు వయసులో అందాల ఆరబోత చేస్తూ వరుసగా హీరోయిన్స్‌గా సినిమాలు చేస్తూ ఉన్నారు. సౌత్‌లో త్రిష స్థాయి సీనియర్ హీరోయిన్స్ హీరోయిన్స్‌గా ఈ స్థాయిలో బిజీగా లేరని చెప్పాలి. కొందరు ఇంకా ఇండస్ట్రీలో ఉన్నా వారు పెద్దగా సినిమాల్లో ఆఫర్లు రాకపోవడంతో ఉన్నారా లేరా అన్నట్లుగా ఉన్నారు. కానీ త్రిష మాత్రం తెలుగులో చిరంజీవితో నటిస్తూ ఉండగా, తమిళ్‌లో సూపర్ స్టార్‌తో నటిస్తూ ఉంది. తెలుగు, తమిళంలో దాదాపు అందు సీనియర్ హీరోలతో, యంగ్ స్టార్ హీరోలతో నటించిన త్రిష ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రభాస్‌తో కలిసి నటించిన వర్షం గురించిన విషయాలను పంచుకుంది. వర్షం సినిమా కోసం తాను ఏకంగా 40 రోజుల పాటు నీటిలో తడుస్తూ షూటింగ్‌లో పాల్గొన్నాను. షూటింగ్ ప్రారంభంకు ముందే నీటిలో ఎక్కువగా తడుస్తూ నటించాల్సి ఉంటుందని దర్శకుడు శోభన్ చెప్పారు. కానీ ఆ స్థాయిలో నీటిలో తడుస్తూనే ఉండాలని నేను అనుకోలేదు. ఎక్కువ రోజులు నీటిలో తడుస్తూనే షూట్ లో పాల్గొన్నాం. సన్నివేశాలు కాకుండా పాటలను సైతం వర్షంలో షూట్ చేయడం జరిగింది. ఆ దెబ్బకు వర్షంలో షూట్ అంటేనే భయం వేసింది. బాబోయ్ వర్షం సినిమానా, బాబోయ్ నీటిలో సీన్స్ ఉన్నాయా అంటూ భయపడ్డాను. వర్షం సినిమాలో నటించిన తర్వాతే త్రిషకి స్టార్‌డం దక్కింది. ప్రభాస్ స్టార్ హీరోగా గుర్తింపు దక్కించుకోగా, త్రిషకి టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు వచ్చాయి. అయినా వర్షం సినిమాలోని వర్షపు నీటిలో సన్నివేశాలు అంటే ఇప్పటికీ బాబోయ్ అనిపిస్తుందని త్రిష ఆ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ప్రభాస్, త్రిషలది వర్షంతో హిట్ పెయిర్ కావడంతో ఆ తరవ్ఆత వీరిద్దరి కాంబోలో పౌర్ణమి, బుజ్జిగాడు సినిమాల్లో నటించారు. ఆ తర్వాత మళ్లీ ఇద్దరూ కలిసి నటించలేదు. మళ్లీ ఇన్నాళ్ల తర్వాత ప్రభాస్, త్రిష కలిసి నటించే అవకాశాలు ఉన్నాయి అనే వార్తలు వస్తున్నాయి. ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో రూపొందుతున్న స్పిరిట్ సినిమాలో త్రిష నటించే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆ విషయమై క్లారిటీ రాలేదు. కానీ ప్రభాస్ డ్యూయెల్ రోల్ అని, తండ్రి పాత్రకు జోడీగా త్రిష నటించే అవకాశాలు ఉన్నాయి అంటూ ప్రచారం జరుగుతుంది. అదే కనుక నిజం అయితే ప్రభాస్ ఫ్యాన్స్‌తో పాటు త్రిష ఫ్యాన్స్‌కి కచ్చితంగా బిగ్ ఫెస్టివల్ అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ విషయమై త్వరలో క్లారిటీ వస్తుందేమో చూడాలి.

# నా నుంచి మరిన్నీ సీతాకోకచిలుకలు!

బాలీవుడ్ లో కృతి సనన్ ఏ రేంజ్ కి వెళ్లిందో తెలిసిందే. చిన్న వయసులోనే జాతీయ ఉత్తమ నటిగా అవార్డు అందుకుంది. లేడీ ఓరియేంటెడ్ సినిమాలు చేసే స్థాయికి చేరుకుంది. ఇటీవలే దో పత్తి సినిమాతో నిర్మాణ రంగంలోకి ఎంటర్ అయింది. బ్లూ బటర్ ఫ్లై ఫిలింస్ అనే సంస్థను స్థాపించింది. ఈ సంస్థపై దోపత్తిని నిర్మించి. ప్రస్తుతం ధనుష్ హీరోగా నటిస్తోన్న తేరే ఇష్క్ మేసినిమాలో నటిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అమ్మడు నిర్మాతగా తన భవిష్యత్ ప్లానింగ్ గురించి రివీల్ చేసింది. %-% నిర్మాతగా ప్రపంచానికి పరిచయం చేయాల్సిన కథలు చాలా ఉన్నాయి. కెరీర్ లో నిర్మాత అనే దశను ఇప్పుడు ఆస్వాదిస్తున్నా. నా బ్లూ బటర్ ఫ్లై నుంచి మరిన్ని సీతాకొకచిలుకలు వస్తాయి. ఇప్పటివరకూ భారతీయ సినిమా తెరపై రాని కొత్త కథల్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తాను. అందుకోసం నా పరిశోధన ఎప్పుడూ కొనసాగుతూనే ఉంటుంది. సినీ ప్రేక్షకుల్ని ఆశ్చర్య పరిచే కథలతో సినిమాలు తీయాలన్నది నా లక్ష్యం.

# వాలంటరీ వ్యవస్థని నిర్వీర్యం కాకుండా కాపాడాలి

## - విజయవాడ వన్ టౌన్ లో పంజాబ్ సెంటర్ వద్ద వాలంటీర్లు ఆవేదన అల్లా కి చెబుదాం !!



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి )** వాలంటరీ వ్యవస్థ కొనసాగించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్డీఏ కూటమి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ..... బుధవారం నిరసనప్రదర్శనలునిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వాలంటీర్స్ అసోసియేషన్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంక గోవిందరాజులు రాష్ట్ర కార్యదర్శి జి మమత మాట్లాడుతూ వాలంటీర్లు జీవితాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఎన్డీఏ కూటమి చేసిన ప్రకటనలు చాలా బాధాకరంగా ఉందని, ఉగాది పండగ రోజున శుభవార్త చెప్తానని నమ్మ పలికి వాలంటీర్ల ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు వాలంటీర్ల జీవితాలను తారుమారు చేశారని, శాసనమండలి సమావేశాల్లో వాలంటీర్ వ్యవస్థ లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ప్రకటించడం విచిత్రంగా ఉందని, ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఎన్డీఏ కుటమికి వాలంటీర్లు వ్యవస్థ లేదు అనే విషయం తెలియదా అని , రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో వాలంటీర్లు చేసిన హామీ ప్రకారం వాలంటీర్లకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీలు ప్రకారం 2,60,000 మంది వాలంటీర్లకు న్యాయం చేస్తూ ప్రకటించాలని, వాలంటీర్ల వ్యవస్థ లేదని మంత్రి ప్రకటించడం సిగ్గుచేటని ఎన్నికల సమయంలో వాలంటీర్ల వ్యవస్థను గత ప్రభుత్వం అన్యాయం చేసిందనే విషయం ఈ ప్రభుత్వ పెద్దలకు తెలియదా అని 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబునాయుడు నిబద్దత నిలబెట్టుకోవాలని గత ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థ గురించి సరైనటువంటి పద్ధతి ప్రకారం నియామకాలు చేయకపోతే ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ ప్రకారం ఉన్నటువంటి వాలంటీర్లను కొనసాగిస్తూ వాళ్లకు ఉద్యోగ భద్రత కలిగిస్తూ ప్రస్తుతం ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని కోరారు. . ఈ కార్యక్రమంలో రాజకుమార్, ,దమ్ము రమేష్, అబ్దుల్లాజిలాని, పూజిత, ఆశ జ్యోతి,కల్యాణి,సోని,కృష్ణవేణి,తదితర వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఫిల్మ్ పాలసీ తీసుకొచ్చే దిశగా రాష్ట్రం ముందడుగు

■ సచివాలయంలో సినిమాటోగ్రఫీ శాఖ ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి ■ సంబంధిత ప్రతిపాదనలతో రావాలని ఉన్నతాధికారులకు సూచించిన మంత్రి కందుల దుర్గేష్ ■ సమగ్ర నివేదిక వచ్చాక సినిమా రంగంతో చర్చిద్దామని అధికారులకు మంత్రి దుర్గేష్ సూచన ■ ప్రతిసారి సినిమా టికెట్ల రేట్ల పెంపు నిర్ణయం తీసుకునే విషయమై అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి: డిసెంబర్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఫిల్మ్ పాలసీ తీసుకొచ్చే దిశగా రాష్ట్రం ముందడుగు వేస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. బుధవారం వెలగపూడి సచివాలయం రెండో బ్లాక్ లోని తన ఛాంబర్ లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సినిమాటోగ్రఫీ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని పాలసీల మాదిరిగానే ఫిల్మ్ పాలసీకి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. త్వరలోనే సినిమా రంగానికి సంబంధించిన వ్యక్తులతో సమావేశం నిర్వహించాలన్న అంశం ప్రస్తావనకు తీసుకురాగా అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. సమగ్ర నివేదిక రూపొందించాక సినిమా రంగంతో భేటీ అయి చర్చిద్దామన్నారు. ప్రతిసారి సినిమా టికెట్ల రేట్ల పెంపు నిర్ణయం తీసుకునే విషయమై అధికారులకు మంత్రి కందుల దుర్గేష్ పలు సూచనలు చేశారు. ఏ రకంగా నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని అధికారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. దీర్ఘకాలికంగా ఒక విధానం ఉంటే బాగుంటుందన్న అభిప్రాయాన్ని అధికారులు వ్యక్తం చేశారు. దీనిపై అధ్యయనం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తెలుగు చలన చిత్ర పరిశ్రమ పరిణామ క్రమాన్ని, చెన్నై నుండి హైదరాబాద్ కు తరలివచ్చిన అంశాన్ని మంత్రి అధికారులకు వివరించారు. రాష్ట్రంలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఏపీలో స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్స్, రీరికార్డింగ్ థియేరట్ల ఏర్పాటు అంశం ఈ సందర్భంగా ప్రస్తావనకు రాగా మంత్రి సావధానంగా విన్నారు. రాష్ట్రంలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అధికారులకు తెలిపారు. సమావేశంలో హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్, హెం శాఖ స్పెషల్ సెక్రటరీ విజయ్ కుమార్, ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఎఫ్ డీసీ) ఎండీ హిమాన్షు శుక్లా, ఎఫ్ డీసీ జనరల్ మేనేజర్ ఎంవీఎల్ఎన్ శేషసాయి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు ఒక వ్యక్తి కాదు తెలంగాణ శక్తి

## ఎన్నారై బీ.ఆర్.యస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి



**లండన్/హైదరాబాద్, డిసెంబర్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి )** మాజీ మంత్రి హరీష్ రావు గారిపై ప్రభుత్వం అక్రమ కేసు పెట్టడంపై ఎన్నారై బీ.ఆర్.యస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయమని ప్రశ్నిస్తే.. రేవంత్ ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ మంత్రి హరీశ్‌రావు కేసులు నమోదు చేయడం సరికాదు. ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు అవతలి వ్యక్తి ఎవరూ? వారి చరిత్ర ఏంటి, విశ్వసనీయత ఏంటీ అని పోలీసులు ఆలోచించాలి. చక్రదర్‌గౌడ్ అనే చీటర్ వెళ్లి కేసు పెడితే.. ఎలాంటి ఆధారాలు లేకున్నా హరీశ్‌రావు లాంటి వ్యక్తిపై కేసు నమోదు చేస్తారా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే.. తప్పుడు కేసులు పెట్టడం హాస్యస్పదం.

**మేము కూడా కేసులు పెడతాం.. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారా?**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను బుల్డోజర్లు ఎక్కిస్తాం అని అంటున్నా పోలీసులు కేసులు నమోదు చేయడం లేదు. రైతు రుణమాఫీ, రైతుబంధు, వృద్ధులకు, వికలాంగులు పింఛన్, మహిళలు 2500, కేసీఆర్ కిట్లు, నిరుద్యోగులకు భృతి, 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అవన్నీ ఎందుకు ఇవ్వడం లేదని మాజీ మంత్రి హరీశ్ ప్రశ్నిస్తే.. వాటికి సమాధానం చెప్పలేక, తప్పుడు కేసులు పెడుతున్నారు. కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇవ్వకుండానే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే మాజీ మంత్రి హరీశ్‌రావుపై కేసు నమోదు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నేతల గొంతు నొక్కాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. ఫోన్ ట్యాపింగ్‌కు హరీశ్‌రావుకు ఎలాంటి సంబంధం లేదు. తక్షణమే మాజీ మంత్రి హరీశ్ రావుపై పెట్టిన బూటకపు కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రేమ సాగర్ కాంస్యం




**గుంటూరు,డిసెంబర్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి )** జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో బాపట్ల జిల్లా చీరాలకు చెందిన దేవరకొండ ప్రేమసాగర్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి కాంస్య పతకం సాధించాడు. నవంబర్ 26 నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవి ద్యాలయంలో జాతీయస్థాయి సౌత్-వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ మెన్ అండ్ ఉమెన్ వెయిట్ లిఫ్టింగ్ చాం పియన్షిప్ 2024-25 పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో చీరాల సాయికాలనీకి చెందిన ప్రస్తుతం వైఎస్సార్ కడప యోగివేమన విశ్వవిద్యాలయంలో డిగ్రీ విద్యనభ్యసిస్తున్న దేవరకొండ ప్రేమాసాగర్ 81 కిలోల విభాగంలో వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొన్నాడు. ఎంతో అద్భుత ప్రదర్శన కనబరచిన ప్రేమాసాగర్ స్నాచ్లో 134 కేజీలు, క్లీన్ అండ్ జర్క్లో 163 కేజీలు ఓవరాల్గా 297 కేజీల బరువులు ఎత్తి తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం అందుకున్నాడు. దేశంలోని 13 రాష్ట్రాల నుంచి 125 విశ్వవిద్యాలయాలు పాల్గొనగా వారిలో ప్రేమసాగర్ తృతీయ స్థానం సాధించి మన రాష్ట్రంతో పాటు చీరాల కీర్తి ప్రతిష్టను ఇనుమడింపచేశాడు. ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి తన తల్లిదండ్రులు గొప్ప వెయిట్ లిఫ్టర్గా చూడాలన్నదే వారి జీవిత ఆశయంగా చెప్పారు. జాతీయస్థాయిలో పతకం సాధించిన ప్రేమ సాగర్ ఆంధ్రప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరి, కోచ్ దీనాబాబు, వైస్ ప్రసిడెంట్ బడేటి వెంకట రామయ్య, విశ్వవిద్యాలయం స్పోర్ట్సుబోర్డ్ హెడ్ డాక్టర్ కొవ్వూరు రామసుబ్బారెడ్డి అభినందనలు తెలిపారు. తన ప్రతిభపై విశ్వాసంతో తనకు స్పాన్సర్షిప్ అందిస్తున్న చిత్తూర్ ఎంపీ దగ్గుమళ్ల ప్రసా దరావు, దగ్గుమళ్ల రాదే గ్రూప్కి ప్రేమాసాగర్ కృతజ్ఞ తలు తెలిపారు....

# సచివాలయంలో హెూంమంత్రి వరుస సమీక్షలు

■ జైళ్ల శాఖ, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖలపై సమీక్ష ■ విపత్తు నిర్వహణశాఖపై కలెక్టర్లు, ఎస్పీలు, హెచ్ఓడీలతో వీడియో కాన్ఫరెన్స్ ■ మల్టీపర్పస్ సైక్లోన్ సెంటర్లతో వసతుల ఏర్పాటు, సైరన్ అలారమ్ సిస్టమ్ పునరుద్ధరణకు ఆదేశాలు ■ ఎన్ బీ సీ మార్గదర్శకాలు, భద్రతా ప్రమాణాలు పాటించని భవన నిర్మాణాలకు అగ్నిమాపక శాఖ అనుమతులపై హెూంమంత్రి ఆగ్రహం ■ గంజాయిపై ఉక్కుపాదం మోపడంతో కిక్కిరిసిన జైళ్లలో పర్యవేక్షణ, వసతుల కల్పనకు పెద్దపీట ■ అమరులైన పోలీసుల కుటుంబాలకు అందించే తక్షణ సాయాన్ని రూ.లక్షకు పెంచిన కూటమి ప్రభుత్వం



**అమరావతి:డిసెంబర్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి)** వెలగపూడి సచివాలయంలో హెూంమంత్రి అనిత తన శాఖలపై వరుస సమీక్షలు నిర్వహించారు. సిబ్బంది పనితీరు, వసతుల కల్పన, పర్యవేక్షణపై అధికారులకు హెూం మంత్రి కీలక ఆదేశాలిచ్చారు. విపత్తు నిర్వహణ శాఖపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ప్రభుత్వ శాఖల హెచ్ఓడీలతో హెూంమంత్రి అనిత వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 219 మల్టీపర్పస్ సైక్లోన్ సెంటర్లలో వసతుల ఏర్పాటుకు ప్రాధాన్యతనిస్తూ కలెక్టర్లను పర్యవేక్షించవలసిందిగా ఆమె ఆదేశించారు. పర్యాటక ప్రాంతాలు, తుపాను షెల్టర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లలో ఉన్న ముందస్తు హెచ్చరికలను పంపే వ్యవస్థ(ఈడబ్ల్యూడీఎస్) సైరన్ అలారమ్ సిస్టం పునరుద్ధరణకు చర్యలుతీసుకోవాలన్నారు. విపత్తు సమయాల్లో ప్రాణ,ఆస్తి నష్ట నివారణ చర్యలతో పాటు సహాయక చర్యలు చేపట్టేందుకు అవసరమైన అత్యాధునిక శిక్షణ వంటి అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. విధ్వంసం సృష్టించే వాయుగుండం సమయంలో కలిగే నష్టాల అంచనా కోసం అవసరమైన పరికరాల మరమ్మతులు సహా కొత్త టెక్నాలజీ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుని విపత్తు నిర్వహణ శాఖను పటిష్టంగాహౌమార్చాలని సమావేశంలో నిర్ణయించారు.

**అగ్నిమాపక శాఖ అధికారులపై హెూంమంత్రి అనిత ఆగ్రహం**



అగ్నిమాపక శాఖపై సమీక్ష నిర్వహించిన హెూంమంత్రి అనిత భవన నిర్మాణ అనుమతులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్.బి.సి మార్గదర్శకాలు భద్రతా ప్రమాణాలు పాటించని భవననిర్మాణాలకు విచ్చలవిడిగా అనుమతులివ్వడంపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్ఓసీలు ఇచ్చే నేపథ్యంలో చేస్తోన్న అక్రమాలను ఉపేక్షించబోనని హెూంమంత్రి హెచ్చరించారు. త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహిస్తానని.. అప్పటికి పరిస్థితి మారకపోతే కఠిన వైఖరి అవలంబించాల్సి ఉంటుందని హెూంమంత్రి స్పష్టంచేశారు.

**జైళ్లలో వసతుల కల్పన, పర్యవేక్షణపై ప్రభుత్వ ప్రాధాన్యత : హెూంమంత్రి అనిత**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో గంజాయి కేసులపై ఉక్కుపాదం మోపిన నేపథ్యంలో జైళ్ల శాఖలో వసతులు, పర్యవేక్షణపై హెూంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. గంజాయి కేసులు పెరిగిన నేపథ్యంలో ఖైదీలతో నిండిపోతున్న విశాఖ, రాజమండ్రి సహా పలు కారాగారాల తాజా పరిస్థితులపై హెూంమంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల పరిస్థితులలో జైళ్ళల్లో పర్యవేక్షణ, వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టిపెట్టిందని హెూంమంత్రిహౌవెల్లడించారు.

**అమరులైన పోలీసుల కుటుంబాలకు అందించే తక్షణ సాయాన్ని రూ.లక్షకు పెంచిన కూటమి ప్రభుత్వం** "ప్రజాక్షేమమే పరమావధిగా అహర్నిశలు విధులు నిర్వర్తించే పోలీసుల సంక్షేమం కూటమి ప్రభుత్వ కర్తవ్యం" అన్న ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఆలోచనలను ఆచరణలో పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విధినిర్వహణలో ప్రమాదవశాత్తు లేదా ఆకస్మికంగా లేదా అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కుటుంబాలకు అందించే తక్షణ సాయాన్ని మూడు రెట్లు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గతంలో అంతిమ సంస్కారాల కోసం అందించే రూ.25వేల ప్రభుత్వ సాయాన్ని ఏకంగా రూ.లక్షకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.

# అక్షరమే అక్షయపాత్ర




అక్షరం సొంతమైతే
విజ్ఞానం పెరుగుతుంది
భవిష్యత్తు జీవితమే
బంగారుమయవుతుంది
అక్షరమే శక్తిగలది
జీవితాలు నిలుపుతుంది
శోధింపగ ఘనమైనది
ఆనందం పంచుతుంది
అక్షరాల్ని నమ్మితే
వమ్ము కావు నమ్మకాలు
మారుతాయి జాతకాలు
వెలుగుతాయి మస్తకాలు
అక్షరాలు ఆయుధాలు
కాంతులీను కాగడాలు
నింపుకుంటే బ్రతుకులో
బాగుపడును కుటుంబాలు
అక్షయ పాత్ర అక్షరము
వద్దు వద్దు నిర్లక్ష్యము
నేర్చుకుంటే మాత్రము
హైయిగుండు జీవితము

**-గద్వాల సోమన్న**
9966414580

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు

**అదిలాబాద్ డిసెంబర్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి ).** ప్రభుత్వం దివ్యాంగుల కు హక్కులను కల్పించడం తో పాటు సమాజంలో వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,శాసనసభ్యులు పాయల్ శంకర్,మహిళా కమీషన్ సభ్యురాలు ఈశ్వరీ బాయి,డిఎల్ సిఏ కార్యదర్శి సౌజన్య జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్ల కేటాయింపుల్లో దివ్యాంగుల కు ప్రాధాన్యత ఇవ్వాలని,ప్రభుత్వ పథకాల తో పాటు ప్రభుత్వము పేదలకు నిర్మించి ఇచ్చే ఇళ్ల కేటాయింపుల్లో దివ్యాంగుల కు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. స్వయం ఉపాధి పొందేందుకు వీలుగా బ్యాంకులు రుణాలు ఇవ్వాలని దీని కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మన జిల్లాకు రావడం ఎంతో అదృష్టమని అన్నారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. దివ్యాంగుల కు నిర్వహించిన ఆటల పోటీలు గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ సబిత ,దివ్యాంగుల కమిటి సభ్యులు,సమరక్షణ ప్రత్యేక పాఠశాల తదితరులు పాల్గొన్నారు.

# యువగళం యువతకు మనోబలం పుస్తకావిష్కరణ



**మంగళగిరి,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం మహా పాదయాత్ర పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఆదరణ సంపాదకులు మద్దినేని హరిబాబు ను ప్రశంసిస్తూ పుస్తకంలో పాదయాత్ర పూర్తిగా కళ్లకు కట్టినట్టు ఉందని వ్యాఖ్యానించారు. పాదయాత్ర సమగ్రంగా ఉందని, జరిగింది జరిగినట్లు పూర్తి పాదయాత్రను విశ్లేంచించారన్నారు. నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ పుస్తకం చాలా బాగుందని, ఇటువంటి పుస్తకాలు ప్రజా చైతన్యాన్ని తీసుకువస్తాయన్నారు. పుస్తక రచయితని అభినందించారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మాట్లాడుతూ పూర్తి పాదయాత్రపై మొదటి పుస్తకం రావడం సంతోషించదగ్గ విషయం అన్నారు. హరిబాబును ఆయన అభినందించారు. ఆంధ్రనాడు ఎడిటర్ మద్దినేని హరిబాబును ముఖ్యమంత్రి, పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా మద్దినేని హరిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా యువగళం యువతకు మనోబలం పుస్తకావిష్కరణ చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రనాడు దినపత్రిక విలేకరులు గురు మోహన్, వెంకటేష్, సురేశ్, మునిరత్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సర్కిల్ కార్యాలయానికి ఐవీఎం కంప్యూటర్ వితరణ




**చల్లపల్లి,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** చల్లపల్లి సర్కిల్ కార్యాలయానికి పురిటి గడ్డ ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంధ సేవాసంస్థ డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్ రూ.40వేల విలువైన కంప్యూటర్ ను వితరణగా అందచేశారు. ఈ కార్యక్రమ ంలో చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, ఉపసర్ప ంచ్ ముమ్మనేని నాని, ఐడబ్ల్యు రామ్మోహన రావు ఉన్నారు. ఐవీఎం ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆపన్నహస్తాన్ని అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డైరెక్టర్ వేములపల్లి సురేష్ ప్రభుత్వ కార్యాలయాలకు సైతం తనవంతుగా సహకారాన్ని అందించటం అభినందనీయమని సీఐ ఈశ్వరరావు తెలిపారు.

# రోశయ్యకు నివాళులర్పించిన ఆర్యవైశ్యులు



**నందిగామ, డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** బుధవారం స్థానిక వాసవి మార్కెట్లో పట్టణ మరియు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి గవర్నర్ ఆర్యవైశ్య ప్రముఖులు రోశయ్య మూడవ వర్ధంతి సందర్భంగా పట్టణ ఆర్యవైశ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నందిగామ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఏచూరు రాము, నాలుగో వార్డ్ కౌన్సిలర్ మారం అమ–రయ్య,మండల మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చవట నాగేశ్వరరావు,కార్యదర్శి పబ్బతి సీతారామ గుప్తా, కోశాధికారి మహంకాళి శేఖర్,చల్ల అనిల్,సేవాదళ్ అధ్యక్షుడు ఉటుకూరు సత్యనారాయణ,పారేపల్లి చిన్నారి,ఎండి సత్యం, అడ్డగిరి కృష్ణా,పులిపాటి కోటేశ్వరరావు,సూర్య వెంకట నాగేశ్వరరావు, జల్లా బుజ్జి ,రాచూరి సీతారాం, సముద్రాల నాగేశ్వరరావు,చల్లా సాయి రామ్,గుండా సైదేశ్వరరావు, సూర్యనారాయణ, కొత్తూరు రవి,మహంకాళి కోటేశ్వరరావు,కేశవులు, శ్రీనివాసరావు,కందుకూరి పార్థ , మహంకాళి రాంబాబు ,చలమాలకృష్ణ పెద్దిరాజు ,అత్యం సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# ఠాగూర్ గ్రంథాలయానికి వాటర్ ప్యూరిఫైయర్ బహుకరణ




**విజయవాడ,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** ప్రతినిత్యం వందలాది మంది పాఠకులతో కళకళలాడుతున్న మహాత్మా గాంధీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయానికి ఎందరో దాతలు తమ వంతు సహకారాన్ని ప్రోత్సాహాన్ని అందజేస్తున్నారు వారికి గ్రంథాలయ పాఠశాల తరఫున ధన్యవాదాలని గ్రంథాలయాధికారి కే రమాదేవి తెలిపారు. బుధవారం రిటైర్డ్ లెక్చరర్ వి ఎల్ ఎస్ రావు , శిఖమనీ సెంటర్, విజయవాడ వారు అందజేసిన 15000/-రూపాయల విలువైన వాటర్ ప్యూరిఫైయర్ ను గ్రంథాలయాధికారిణి ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ పాఠకుల, సందర్శకుల ఆరోగ్య పరిరక్షణకు పరిశు భ్రమైన స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె రాంబాబు, వై ధనలక్ష్మి మరియు పాఠకులు పాల్గొన్నారు.

# వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి రుణ పరిమితి పెంపు

- నాలెడ్జ్ ఎకానమీకి నాబార్డు సంపూర్ణ సహకారం
- రాజధానిలో నాబార్డు ఐకానిక్ భవనాన్ని యేడాదిన్నరలో పూర్తి
- నాబార్డు చైర్మన్ షాజీ కృష్ణన్ ప్రకటన...సీఎం చంద్రబాబుతో నాబార్డు చైర్మన్ భేటీ



**అమరావతి,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో వ్యవసాయం, గ్రామీనాభివృద్ధికి మరింత రుణం అందించేందుకు సహకారం అందిస్తామని నాబార్డు ఛైర్మన్ షాజీ కృష్ణన్ జీ హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలను నాలెడ్జ్ ఎకానమీలో మరింత మెరుగు పరిచేందుకు పూర్తి మద్దతిస్తామని అన్నారు. ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబుతో నాబార్డు ఛైర్మన్ షాజీ కృష్ణన్ జీ బుధవారం సమావేశమయ్యారు. వ్యవసాయం, గ్రామీనాభినాభివృద్ధి, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు సహకారం, మత్స్యరంగం అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. స్వయం సహాయక బృందాలు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు నాబార్డు మద్దతుగా నిలుస్తుందని షాజీ కృష్ణన్ జీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రూరల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్మెంట్ ఫండ్ కింద పీపీపీ విధానంలో రాష్ట్రవాటాగా వయబిలిటీ గ్యాప్ నిధులను ప్రభుత్వం సమకూర్చుతుందని సీఎం అన్నారు. ఏపీకి ఆర్ఐడీఎఫ్ కింద అందించే అదనపు కేటాయింపులు, సహకార సంఘాలకు రాయితీలు మరింత అందిస్తామని షాజీ కృష్ణన్ జీ పేర్కొన్నారు. రాష్ట్రంలో మత్స్యకార రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం కోసం ఎఫ్ఐడీఎఫ్ కింద మంజూరైన రూ.450 కోట్లను వినియోగంపైనా సమావేశంలో చర్చ జరిగింది. దేశానికే ఆదర్శవంతంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని నాబార్డు ఛైర్మన్ అభినందించారు. అంతేకాకుండా అమరావతిలో ఐకానిక్ నాబార్డు భవనాన్ని ఏడాదిన్నరలోనే పూర్తి చేస్తామని నాబార్డు ఛైర్మన్ హామీ ఇచ్చారు. నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయాన్ని హైదరాబాద్ నుండి విజయవాడకు మార్చడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు.

# నారా లోకేశ్ ను కలిసిన ఆర్టీసీ డ్రైవర్ లోవరాజు

**అమరావతి,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** విధి నిర్వహణలో ఉండగా 'దేవర' సినిమాలోని పాటకు స్టెప్పులు వేసి సస్పెన్షన్ కు గురైన తుని ఆర్టీసీ డిపో డ్రైవర్ లోవరాజు మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. తన సస్పెన్షన్ రద్దుచేయించి, తిరిగి విధుల్లోకి తీసుకునేలా చొరవ చూపించిన లోకేశ్ ను కుటుంబంతో సహా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడ జిల్లా తుని ఆర్టీసీ డిపోలో లోవరాజు అవుట్ సోర్సింగ్ విధానంలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. అక్టోబర్ 24న బస్సు రౌతులపూడి నుంచి తుని డిపోకు వెళ్తుండగా మార్గమధ్యంలో కర్రల లోడ్ ట్రాక్టర్ అడ్డొచ్చింది. చిన్న రోడ్డు కావడం, బస్సు ముందుకు వెళ్లలేని పరిస్థితుల్లో బస్సును నిలిపివేశారు. ఈ లోగా ప్రయాణికులకు వినోదం పంచడానికి సరదాగా కాసేపు 'దేవర' సినిమాలోని పాటకు డ్యాన్స్ వేశాడు. ఇది కాస్తా ఓ యువకుడు వీడియో తీయడంతో వైరల్ అయింది. సోషల్ మీడియాలో డ్రైవర్ లోవరాజు డ్యాన్స్ చూసి లోకేశ్ కూడా మెచ్చుకున్నారు. అయితే, ఈలోగానే నిబంధనలు ఉల్లంఘించారనే కారణంతో లోవరాజును అధికారులు సస్పెండ్ చేశారు. ఇది కాస్తా లోకేశ్ దృష్టికి రావడంతో సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దు చేయిస్తానని హామీ ఇచ్చారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాత వ్యక్తిగతంగా కలుస్తానని మాట ఇచ్చారు. దీంతో లోకేశ్ ను లోవరాజు కుటుంబంతో సహా కలిశారు. ఈ సందర్భంగా లోవరాజు యోగక్షేమాలను లోకేశ్ అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు -తహశీల్దార్ సిహెచ్. వెంకటేశ్వర్లు

- మండలంలో ఈ నెల 6 నుంచి రెవెన్యూ సదస్సులు



**జి.కొండూరు,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో జి.కొండూరు మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షం లో ఈనెల 6వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు అవసర మైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని స్థానిక తహశీల్దార్ సిహెచ్. వెంకటేశ్వర్లు తెలిపారు.బుధవారం ఆయన మండలంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులకు సంబంధించి కరపత్రాల రూపంలో ముద్రించిన షెడ్యూల్ ను విడుదల చేశారు. రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించే ఫిర్యాదులు, వినతులపై తక్షణమే చర్య లు తీసుకుంటామన్నారు.ముఖ్యంగా రెవెన్యూ సదస్సులో అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజే శారు. ఈ రెవెన్యూ సదస్సులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని వెంకటేశ్వర్లు వెల్లడించారు.డిసెంబర్ 6వ తేదీన కవులూరు గ్రామ పంచాయతీ ఆవరణలో, 7వ తేదీన పినపాక, 9న గడ్డమణుగు గ్రామ సచివాలయంలో, 10వ తేదీ కడింపోతవరం అంగన్వాడీ కేంద్రం ఆవరణలో, 11న వెలగలేరు గ్రామ సచివాలయం, 12 న సర్నాయి గూడెం( వెలగలేరు జీపి ), 13 న వెంకటాపురం గ్రామ సచివాలయం,16న ఆత్కూరు గ్రామ పంచాయతీ కార్యాల యం,17న కోడూరు గ్రామ సచివాల యం, 18న చిన నందిగామ గ్రామ పంచాయతీ కార్యాలయంఆవరణలో, 19 న వెల్లటూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో,20న భీమవర ప్పాడు (వెల్లటూరు గ్రామ సచివాల యం-2)లో,21న కందులపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో,23న గడ్డ మణుగు లోయ (గడ్డమణుగు గ్రామ సచివాలయం లో ),24న చేగిరెడ్డిపాడు (కందులపాడు జిపి )లో,26న చెర్వు మాధవరం గ్రామ సచివాలయం లో, 27న మునగపాడు జిపి లో,28న సున్నంపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో,30 న కుంటముక్కల పిఏసిఎస్ ఆవరణలో,31న గంగినేని పాలెం రామాలయం సెంటర్ లో, 2వ తేదీ జనవరి 2025 న పెట్రంపాడు (గంగినేనిపాలెం రామాలయం సెంటర్ లో ), జనవరి 3వ తేదీ చెవుటూరు గ్రామ సచివాలయం ఆవరణలో,4న హవేలీ మ-త్యాలంపాడు గ్రామ సచివాలయం ఆవరణలో, 6న గుర్రాజుపాలెం గ్రామంలో, 7న తెల్లదేవ రప్పాడు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో, 8న దుగ్గిరాలపాడు గోపాలమిత్ర భవనంలో, 9వ తేదీన జి.కొండూరు గ్రామంలోని గ్రామ సచివాలయం ఆవరణలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తహశీల్దార్ స్పష్టంచేశారు.ఈ అవకాశా న్ని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు.

# వైభవోపేతంగా హరిహరసుత అయ్యప్ప మహా పడిపూజ....



**కుత్బుల్లాపూర్,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ ప్రసూన్న నగర్ కోదండ రామాలయంలో భాస్కర్ నాయుడు - నాగమణి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవానికి బుధవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో భక్తిశ్రద్ధలతో 41 రోజులపాటు అకుంఠిత దీక్షతో స్వామివారిని కొలుస్తూ అయ్యప్ప స్వాములకు ఆ హరిహర సుతుడు అయ్యప్ప కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలన్నారు. కార్యక్రమంలో కోదండ రామాలయ కమిటీ సభ్యులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి ఆయన





**విస్సన్నపేట,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** భారతదేశం గర్వించదగ్గ రాజకీయ నాయకుడు ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఏడుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన దివంగత కొణిజేటి రోశయ్య సేవలు మరపురానివి మధురమైనవి మరువలేనివని ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షులు అను మోలు శివ బాజీ అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా బాజీ నివాళు లర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా విశేష సేవలను ఆయన అందించారని చెప్పారు.

# మానవతా హనుమాన్ జంక్షన్ వారిచే పద్మశ్రీ ఘంటసాల జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** మానవత హనుమాన్ జంక్షన్ కార్యాలయంలో పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి వేడుకలు నిర్వహించడమైనది ఏలూరు గంటసాల స్వర పీఠం గౌరవాధ్యక్షులు మారుబోయిన కోటేశ్వరరావు కార్యదర్శి మాబు సుభాని జాయింట్ సెక్రెటరీ ఈ అర్జున్ పాల్గొన్నారు. సుభాని ఘంటసాల గీతాలను అర్జున్ భగవద్గీతను వినిపించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జయరామచంద్రరావు, కార్యదర్శి గణేష్, ట్రెజరర్ ఇందిరా, కృష్ణాజిల్లా ట్రెజరర్ సత్యనారాయణ, డైరెక్టర్లు చలం, వేగిరెడ్డి సూర్యనారాయణ, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రావు, సభ్యులు నరసింహారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**కంకిపాడు,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** మండలంలోని కుందేరు గ్రామంలో అయ్యప్ప స్వామి మాల ధారణ చేసిన సుంకర శ్రీనివాస్ రావు ఇంటి వద్ద చలివేంద్రపాలెం గ్రామానికి చెందిన గురుస్వామి, స్వర్ణకంకణ గ్రహీత కోసూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా అరటి బొత్తలతో మండపాలు ఏర్పాటు చేసి,వివిధ రకాల పొలతో అలంకరణ చేసి వినాయక, సుబ్రహ్మణ్యం ,అయ్యప్ప స్వామి పటాలకు ధర్మల శ్రీను గురు స్వామి చేత పూజల నిర్వహించారు. రాజమండ్రి కి చెందిన శ్రీ సాయి మణికంఠ భజన బృందం వారిచే అయ్యప్ప స్వామి వారి నామ సంకీర్తనలు చేశారు. మండలంలోని అయ్యప్ప,భవాని, శివయ్య మాలధారణ చేసిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు చేశారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

# పర్యాటకుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్

- సచివాలయంలో పర్యాటక శాఖ ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులపై పర్యాటక శాఖ ఉన్నతాధికారులకు మంత్రి దుర్గేష్ దిశానిర్దేశం
- జనవరిలో పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం
- ప్రతిష్టాత్మకంగా హేవలాక్ వంతెన పునర్నిర్మాణం, అధ్యాత్మిక కేంద్రంగా పుష్కర్ ఘాట్ అభివృద్ధి చేయాలని సూచన
- ఎకో టూరిజం సెంటర్ గా కడియం నర్సరీని తీర్చిదిద్దాలని సూచించిన మంత్రి దుర్గేష్
- గండికోటను అడ్వెంచర్ టూరిజం స్పాట్ గా మార్చాలన్న మంత్రి దుర్గేష్
- నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని మంత్రి దుర్గేష్ వెల్లడి
- పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులపై పర్యాటకుల ఫీడ్ బ్యాక్ తీసుకునేలా ప్రణాళిక

**అమరావతి,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** పర్యాటకుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. బుధవారం వెలగపూడి సచివాలయం రెండో బ్లాక్ లోని తన ఛాంబర్ లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పర్యాటక శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకం సాస్కి నిధులతో చేపట్టనున్న అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టుల అమలు, విధి విధానాలపై అధికారులకు మంత్రి దుర్గేష్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధిపై అధికారులకు మంత్రి దుర్గేష్ పలు సూచనలు చేశారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన అన్ని అనుమతులు తీసుకొని జనవరిలో పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు మంత్రి దుర్గేష్ సూచించారు. ప్రధానంగా ప్రతిష్టాత్మక హేవలాక్ వంతెన పునర్నిర్మాణంపై మంత్రి దుర్గేష్ సుదీర్ఘంగా చర్చించారు. శతాబ్దకాలం సేవలు అందించి ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న హేవలాక్ బ్రిడ్జిని అద్భుత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని తెలిపారు. అధ్యాత్మిక కేంద్రంగా పుష్కర్ ఘాట్ అభివృద్ధి చేయాలని సూచించారు. ఎకో టూరిజం సెంటర్ గా కడియం నర్సరీని తీర్చిదిద్దాలని సూచించారు. నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని తెలిపారు. గండికోటను అడ్వెంచర్



టూరిజం స్పాట్ గా మార్చాలని మంత్రి అధికారులకు సూచించారు. అదే విధంగా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి పర్యాటకులకు అనుకూలంగా ఉండేలా తీర్చిదిద్దాలన్నారు. పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులు ప్రశాంతమైన వాతావరణంలో గడిపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక ప్రాంతాల్లో నిర్మాణాల విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎప్పటికప్పుడు పనుల తీరును స్వయంగా పర్యవేక్షిస్తానన్నారు. పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులపై పర్యాటకుల ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పర్యాటక సీజన్ కోల్పోయామని వీలైనంత త్వరగా పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీటీడీసీకి సంబంధించిన హరితా హోటళ్ల నిర్వహణ, పనితీరుపై మంత్రి దుర్గేష్ ఆరా తీశారు. త్వరితగతిన మరిన్ని హరితా హోటళ్లు పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పర్యాటక ఉత్సవాలపై మంత్రి అధికారులను అడిగి సమాచారం తెలుసుకున్నారు. పెట్టుబడిదారులతో ఏ ప్రాంతంలో కాన్ క్లేవ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందనే అంశంపై ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. రుషికొండ బీచ్ కు బ్లూఫాగ్ బీచ్ సర్టిఫికెట్ వచ్చిందని రాష్ట్రంలోని మరిన్ని బీచ్ లకు బ్లూఫాగ్ బీచ్ గా గుర్తింపు పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. ఈ సందర్భంగా పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన ఒబెరాయ్, మేఫేర్, తాజ్ గ్రూప్, మహేంద్ర తదితర సంస్థల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులతో రాష్ట్రంలో పర్యాటకాన్ని పరుగులు పెట్టించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం రాష్ట్రానికి ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అధికారులకు తెలిపారు. సమావేశంలో టూరిజం శాఖ సెక్రటరీ వినయ్ చంద్, టూరిజం ఎండీ ఆమ్రపాలి, టూరిజం శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు పద్మావతి, శేషగిరి, చీఫ్ ఇంజినీర్ నర్సింహారావు, సూపరింటెండెంట్ ఇంజినీర్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలికను మోసం చేసిన యువకుడిపై పోక్సో కేసు



**పెడన,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** బాలికకు మాయమాటలు చెప్పి గర్భవతిని చేసిన వ్యక్తిపై బంటుమిల్లి పోలీస్ స్టేషన్లో పోక్సో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దరిసే వెంకటేశ్వరస్వామి(23)కి బాలికతో (16)తో ఏడాది క్రితం పరిచయం అయింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా లోబర్చుకుని తల్లిని చేశాడు. నిన్న బాలిక ఆడపిల్లకు జన్మనిచ్చింది. అయితే పెళ్లికి నిరాకరించడంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు అతడిపై కేసు నమోదైంది.

# ఆంధ్రప్రదేశ్‌లో కొలువుదీరిన నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయం

● వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధిలో నాబార్డ్ ముఖ్యభూమిక.. ● స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో వ్యవసాయ రంగానికి పెద్దపీట.. ● రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్ వ్యవసాయం.. అమరావతిలో నాబార్డ్ కు ఐకానిక్ భవనం.. ● కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చట్టం.. ● గత ఐదేళ్లలో వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్యమైంది.. ● రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు



**విజయవాడ,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా రుణ ప్రణాళిక, పర్యవేక్షణ, అభివృద్ధి మరియు వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి రాష్ట్రాభివృద్ధికి నాబార్డ్ తనవంతు కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ మేరకు బుధవారం విజయవాడలోని స్టాలిన్ సెంట్రల్ కాంప్లెక్స్ లో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయాన్ని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్, నాబార్డ్ ఛైర్మన్ షాజీ కెవి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. నాబార్డ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయాన్ని విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించడంలో నాబార్డు విశేష కృషి చేస్తోందన్నారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో వ్యవసాయ రంగానికి సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తూ ముందుకెళుతున్నారని తెలిపారు. ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.45 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాలు, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో నాబార్డ్ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాలు 64 శాతం, రాష్ట్ర జీడీపీలో నాబార్డ్ 34 శాతంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర విభజన సమయంలోనే కేంద్ర ప్రభుత్వ సంస్థలను అమరావతికి తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు హైదరాబాద్‌లో ఉన్న నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయం రాష్ట్రానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమరావతిలో నిర్మించే నాబార్డ్ శాశ్వత ప్రాంతీయ కార్యాలయానికి ఇప్పటికే భూమిని కేటాయించడం జరిగిందని, దేశంలోనే ఎక్కడాలేని విధంగా అన్నిరకాల సదుపాయాలతో ఒక ఐకానిక్‌లా నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయానికి పూర్వవైభవం తీసుకొస్తామని, కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చట్టం అమలు చేస్తామన్నారు. ఫిషరీస్ రంగంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలబెట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఎగుమతులను మరింత ప్రోత్సహిస్తామన్నారు. డ్రోన్లతో వ్యవసాయం చేసేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఇప్పటికే 40 వేల డ్రోన్లు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. నాబార్డ్, బ్యాంకింగ్ సెక్టార్ ప్రభుత్వానికి సహకరించి రాష్ట్రాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. నాబార్డు సహాయంతో ప్రతిపాదించిన పథకాలు, ప్రాజెక్టులన్నింటినీ ప్రారంభించి మంజూరైన రుణాలను సద్వినియోగం చేసుకునేందుకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖలు కృషి చేయాలని సూచించారు. భారత్ అతివేగంగా అభివృద్ధి చెందుతోందని, నాబార్డ్ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. బ్యాంకింగ్ నెట్ వర్క్‌ను బలోపేతం చేయడానికి మరియు సమ్మిళిత బ్యాంకింగ్‌ను ప్రోత్సహించడానికి నాబార్డ్ విశేష కృషి చేస్తుందని, స్వయం ఉపాధిని పెంపొందించడం, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటులో నాబార్డ్ ముఖ్యపాత్ర పోషిస్తోందని తెలిపారు. నాబార్డ్ ఛైర్మన్ షాజీ కెవి మాట్లాడుతూ.. నాబార్డు ద్వారా సహాయం అందిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. నాబార్డు సంబంధిత శాఖలు, ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీలతో నిరంతరం సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డితో గూగుల్ ప్రతినిధులు భేటీ

● జీఎస్ఈసీ ఏర్పాటు నేపథ్యంలో కృతజ్ఞతలు తెలిపిన సీఎం ● ఐటీ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్న రేవంత్ రెడ్డి ● జీఎస్ఈసీ సెంటర్ వల్ల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్న సీఎం



**హైదరాబాద్,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జుబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో గూగుల్ ప్రతినిధులు భేటీ అయ్యారు. గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ (జీఎస్ఈసీ) ఏర్పాటు కోసం తెలంగాణ ప్రభుత్వంతో గూగుల్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ నేపథ్యంలో ఆ సంస్థ సీఐవో రాయల్ హన్సెన్, అరిజిత్ సర్కార్, శ్రీనివాస్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందు వరుసలో ఉందన్నారు. ఐటీ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు వల్ల ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న సైబర్ సమస్యలపై హైదరాబాద్ కేంద్రంగా పరిష్కారం లభిస్తుందన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్, యాపిల్, అమెజాన్, మెటా సంస్థలు హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయాలను ఏర్పాటు చేశాయన్నారు. ప్రముఖ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఉన్నాయన్నారు. సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ వల్ల హైదరాబాద్‌లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.

# సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించడమే మా ప్రభుత్వ లక్ష్యం..

● నాటక కళాకారులకు పింఛన్ ను పునరుద్ధరణకు కృషి చేస్తా. ● పద్యనాటకం కేవలం తెలుగు వారి స్వంతం. ● పర్యాటక, కళా రంగాన్ని పెంచి పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ● కళా సాంస్కృతిక పునరుజ్జీవం కోసం అందరి సహకారం అవసరం ● కళాకారులను ప్రోత్సహించడంలో భాగంగా రోడ్ మ్యాప్ ను రూపొందిస్తున్నాము. ● వేడుకగా నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి ప్రమాణ స్వీకారం. ● గానగంధర్వులు పద్మశ్రీ. ఘంటసాల 102వ జయంతి వేడుకలు ● కందుల దుర్గేష్, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు





**విజయవాడ,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** కళలు సాంస్కృతిక వైభవాన్ని వైభవాన్ని పునరుద్ధరించటమే లక్ష్యంగా మా ప్రభుత్వం పనిచేస్తుందని, నృత్య, నాటక, సృజనాత్మకత, సాంస్కృతిక అకాడమీలతో కళారంగానికి పూర్వ వైభవం తీసుకువస్తామని రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫి శాఖామాత్యులు కందుల దుర్గేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఆధ్వర్యంలో విజయవాడ దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వర రావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో గాన గంధర్వులు, పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మన్ గా గుమ్మడి గోపాలకృష్ణ ప్రమాణ స్వీకారమహోత్సవం అత్యంత వేడుకగా నిర్వహించారు. ముందుగా కీ.శే. పద్మశ్రీ. ఘంటసాల విగ్రహానికి మంత్రి కందులు దుర్గేష్, గుమ్మడి గోపాల కృష్ణ, నాయకులు, కళాకారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మన్ గా గుమ్మడి గోపాలకృష్ణ చేత మంత్రి కందుల దుర్గేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పద్య నాటకంలో గుమ్మడితో సరితూగగల సమకాలిన నటుడు లేడని గుర్తుచేశారు. మన తెలుగు ఖ్యాతిని దేశ, విదేశాల్లో పెంపొందించారన్నారు. అసలు తెలుగు సంస్కృతిలోనే పద్య నాటకం ఒక భాగమని, రాగయుక్తంగా పద్య నాటకాన్ని ప్రదర్శించడంలో మన శైలీ ప్రపంచంలో మరే భాషకు లేదన్నారు. అంతటి విశిష్టత ఉన్న పద్య నాటకం కీర్తిని దశదిశలా వ్యాపించచేసిన గుమ్మడి గోపాలకృష్ణ మనందరికి ఆదర్శనీయుడని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గత ప్రభుత్వ హాయాంలో కళలు, సాంస్కృతిక వైభవాలు క్షీణించాయని, వాటిని మళ్లీ పునరుద్ధరించడమే మా ప్రభుత్వ లక్ష్యమని, కళాకారులకు చేయుతనందిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. కళాకారులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, వారికి నిలిచిపోయిన పింఛన్లు మరలా పునరుద్ధరించాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. పర్యాటక, కళా రంగాన్ని పెంచి పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇవి రెండు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయని, పర్యాటకులకు ఆహ్లాదాన్ని అందించేందుకు కళాకారులు తమ వంతు సహకారం అందిస్తూ వస్తున్నారని ఇకపై కూడా వారి సేవలు సద్వినియోగం చేసుకుంటామన్నారు. కళాకారులను ప్రోత్సహించడంలో భాగంగా ఒక రోడ్ మ్యాప్ రూపొందిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సమర్థుడైన నాయకుడు ఉంటే ఆ జట్టు కచ్చితంగా విజయం సాధిస్తుందని, అలాగే నాటక అకాడమీ కి సమర్థుడైన నాయకుడు గుమ్మడి గోపాలకృష్ణ బాధ్యతలు స్వీకరించడం శుభపరిణామమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఇకపై కళాకారుల జీవితాల్లో వెలుగులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కళారంగం గొప్పతనానికి వన్నె తెచ్చిన గుమ్మడి సారధ్యంలో ఇక ఆయా రంగాలు కొత్త శోభను సంతరించుకుని నూతన కళాకారులకు కొత్త ఊపు తెస్తారని ఆశిస్తున్నానన్నారు. తొలి నాళ్లలో సినిమాటోగ్రఫీ మంత్రిగా చేసిన నేటి సీఎం చంద్రబాబు, స్వయాన కళాకారుడైన నేటి ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సాంస్కృతిక వైభవం వెలుగొందుతొందని మంత్రి కందుల దుర్గేష్ నొక్కి వక్కాణించారు. నాటక అకాడమి నూతన ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ తనకు ఛైర్మన్ గా పదవి రెండోసారి ఇవ్వడంపై సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మొదటి సారి కూడా ఇదే రోజున అంటే డిసెంబర్ 4న ప్రమాణ స్వీకారం చేశానన, మళ్లీ రెండో సారి కూడా డిసెంబర్ 4న ప్రమాణ స్వీకారం చేయడం గొప్పగా ఉందన్నారు. పూర్వం పొలం పనులు ముగిసిన తరువాత పంట విరామ కాలంలో ప్రజలందరూ ఆటలు, పాటలు, నాటకాలతో కాలక్షేపం చేశావారని గుర్తుచేశారు. మళ్లీ నాటక రంగానికి అంతటి పూర్వ వైభవం తేవడానికి తన వంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు. కళాకారుడు, వారి కుటుంబ సభ్యులు కూడా గర్వంగా మేము కళాకారులం అని చెప్పుకునేలా చేస్తానని కళల ట్రైనింగ్ అకాడమీలు ఏర్పాటు చేయడంతో పాటు వారానికి కనీసం ఒక నాటకం ప్రదర్శించేలా, తద్వారా కళాకారులను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ హాయాంలో పద్మశ్రీ వచ్చిన కళాకారులను సైతం పిలిచి ఒక్క శాలువా కప్పిన దాఖలాలు లేవని ఎద్దేవ చేశారు. ముందుగా కీ.శే. పద్మశ్రీ. ఘంటసాల పాటల కచేరీని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన ఛైర్మన్ ను మంత్రి, ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావ్, రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఛైర్మన్ తేజశ్వీలు, నాయకులు, కళాకారులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు..

● జిల్లాలో ఈనెల 6 నుండి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సన్నద్ధం చేస్తున్నాం.. ● అధికారులు ప్రజా ప్రతినిధుల సమక్షంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు.. ● జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**విజయవాడ, డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఈనెల 6వ తేదీ నుండి జిల్లాలో రెవెన్యూ సదస్సులను నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులు ప్రజా ప్రతినిధుల సమక్షంలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేలా ప్రణాళికను రూపొందించిన్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోదియాలకు వివరించారు. ఈనెల 6వ తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించన్ను రెవెన్యూ సదస్సుల నిర్వహణపై రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోదియా, సిసిఎల్ఏ కమీషనర్ జి. జయలక్ష్మిలు జిల్లా కలెక్టర్లతో బుధవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ జిల్లాలో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సుల గురించి వివరిస్తూ ఈ నెల 6వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కానున్న రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో 320 రెవెన్యూ గ్రామ పంచాయతీల పరిధితో పాటు విజయవాడ, నందిగామ, జగ్గయ్యపేట, ఇబ్రహీంపట్నం, తిరువూరు పట్టణ వార్డు సచివాలయ పరిధిలో ఈనెల 6వ తేదీన రెవెన్యూ సదస్సులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకు సంబంధించిన తేదీలు ప్రజలకు ముందుగానే తెలియపరిచేలా సదస్సుల షడ్యూలను కరపత్రాల రూపంలో ముద్రించి అన్ని గ్రామాలలో పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించే ఫిర్యాదులు విన్నతులపై తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా రెవెన్యూ సదస్సులో అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సదస్సుల నిర్వహణ పర్యవేక్షణకు అధికారులను నియమించడం జరిగిందని ఒక్కొక్క మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారిని పర్యవేక్షకులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ సదస్సుల పై 5వ తేదీ గురువారం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రివర్యులు, జిల్లాకు చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఆర్‌డివోలు తహాశీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు సిబ్బందితో సమావేశం నిర్వహించి సదస్సుల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నట్లు డా. లక్ష్మీశ వివరించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, డిఆర్‌వో లక్ష్మి నరసింహం, కలెక్టరేట్ సమన్వయ పర్యవేక్షకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ పోర్టు సమీపంలో చెక్ పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా



**కాకినాడ,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** పోర్టు సమీపంలోని శక్తి గేట్ అండ్ బొంబే కాట చెక్ పోస్టులను జిల్లా జాయింట్ కలెక్టరు రాహుల్ మీనా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన ప్రతి లారీల్లో ఉన్న సరుకును తనిఖీ చేసి పంపించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో ఎన్ని లారీలు వెళ్లినవి , ఏమేమి సరుకు వెళ్లినది, లారీలో ఎంత సరుకు వెళ్ళినది తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకుని రిజిస్టర్లను తనిఖీ చేశారు.

# అప్పుడు తెలియదు తెలిసిన తర్వాత షాక్ మీద షాక్



**విస్సన్నపేట,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉదయం 7.30 నిమిషాలకు భూమి కంపించిన విషయం తెలిసిన వారి కన్నా తెలియని వారే ఎక్కువ అని చెప్పాలి. స్వల్పంగా భూమి కంపించిన ప్రాంతాలలో ఎక్కువ మంది గుర్తించలేకపోవడం జరిగింది. ఆ సమయంలో ఎవరికి తెలియకపోయినా తెలిసిన తర్వాత షాక్ కు గురైన వారే ఎక్కువ మంది ఉన్నారని చెప్పాలి.ఆ సమయంలో నేలపై కూర్చొని గోడకు ఒక మూల ఆనుకుని ఉన్న వారికి ఆ అనుభూతి ప్రత్యక్షంగా అనుభవించినట్లు చెపుతున్నారు. నరసాపురం గ్రామానికి చెందిన లిమ్కా బుక్ రికార్డ్ అవార్డు గ్రహీత ఒకే ఒక్క నిమిషములో 72 లింకా డ్రింకుమూతలు పట్టితో ఓపెన్ చేసి రికార్డు సృష్టించి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు పొందిన ప్రసాద్ రెడ్డి చింతల ఇంటిలో ఆయనకు వచ్చిన అవార్డులు సెల్ఫ్ లలో నుండి పక్కకు పడిపోవడంతో భూమి కనిపించిందని గుర్తించినట్లు చెప్పారు. ప్రమాదం లేదని చెప్పిన మనం సేఫ్ జోన్ లో ఉన్నామా లేమా అని ఇప్పటికే కొంతమంది అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# విద్యా ప్రమాణాల మెరుగుకై మెగా పేరెంట్ - టీచర్ మీట్

● ముఖ్యమంత్రి, హెచ్.ఆర్.డి. మంత్రి బాపట్ల మున్సిఫల్ హై స్కూల్ లో జరిగే కార్యక్రమానికి హాజరవుతారు ● మౌలిక వసతులు మరియు విద్యా ఫలితాల ఆధారంగా పాఠశాలలకు స్టార్ రేటింగ్ ● రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్



**అమరావతి,డిసెంబర్ 4 (వార్తాప్రభ) :** తల్లిదండ్రుల సహకారం, భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకేసారి ఈ నెల 7 వ తేదీన మెగా పేరెంట్ - టీచర్ మీట్ ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. బాపట్ల మున్సిఫల్ హై స్కూల్ లో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ హాజరు అవుతారన్నారు. తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, సంబందిత పాఠశాలల్లో చదివిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, దాతలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. బుధవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్ లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ సూచనల మేరకు మెగా పేరెంట్ %-% టీచర్ మీట్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులను పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలలకు ఆకర్షించే విధంగా ప్రైవేటు పాఠశాలల కంటే ఉత్తమంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ మెగా పేరెంట్ - టీచర్ మీట్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఇటు వంటి కార్యక్రమాన్ని ఇప్పటికే చిన్న రాష్ట్రమైన డిల్లీలో నిర్వహించడం జరిగిందని, పెద్ద రాష్ట్రాల్లో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లోనే నిర్వహించడం జరుగుచున్నదన్నారు.

**మౌలిక వసతులు మరియు విద్యా ఫలితాల ఆధారంగా పాఠశాలలకు స్టార్ రేటింగ్..** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మరియు విద్యా ప్రమాణాలను పెద్ద ఎత్తున మెరుగు పర్చాలనే లక్ష్యంతో మౌలిక వసతులు మరియు విద్యా ప్రమాణాల ఆధారంగా ప్రతి పాఠశాలకు స్టార్ రేటింగ్ ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్రంలో వినూత్నంగా అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. 0-5 స్టార్ రేటింగ్ విధానాన్ని ప్రతి పాఠశాలలో అమలు పరుస్తామని, ప్రతి పాఠశాలకు తొలుత ప్రకటించిన స్టార్ రేటింగ్ క్రమంగా ఏడాదికి ఏడాది వృద్ధి అయ్యే విధంగా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు మరియు విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తూ గరిష్టంగా 5 స్టార్ రేటింగ్ లోకి అన్ని ప్రభుత్వ పాఠశాలలను తీసుకువెళ్లేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

**మెగా పేరెంట్ - టీచర్ మీట్ లో నిర్వహించే కార్యక్రమాలు..** %ఈ నెల 7 వ తేదీన ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు రాష్ట్ర వ్యాప్తంగా నున్న 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ మెగా పేరెంట్ %-% టీచర్ మీట్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 35,84, 621 మంది విద్యార్థులు, 71,60,000 మంది తల్లిదండ్రులు, 1,88,266 మంది ఉపాధ్యాయులు, 50 వేలకు పైగా ప్రజా ప్రతినిధులు వివిధ పాఠశాలల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మాన వనరుల అభివృద్ధి శాఖ మంత్రితో పాటు ఇతర మంత్రివర్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, జెడ్పీ చైర్మన్లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సర్పంచులు తదితర ప్రజాప్రతినిధులు తమ తమ దగ్గరలో ఉన్న పాఠశాలలో పాల్గొంటారన్నారు. విద్యార్థుల సృజనాత్మతకు అనుగుణంగా తయారు చేయబడిన ప్రత్యేక ఆహ్వాన పత్రాలతో వీరందరినీ ఆహ్వానించడం జరిగిందన్నారు. మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుల పండుగ తరహాలో ఎటు వంటి రాజకీయ ప్రమేయం లేకుండా కేవలం తల్లిదండ్రులు, విద్యార్థులు మాత్రమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. సాధారణ ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో వినూత్నంగా రూపొందించబడిన స్నేహపూర్వకమైన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులతో తరగతి ఉపాధ్యాయులు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన అన్ని విషయాలను తల్లిదండ్రులకు వివరిస్తూ వారితో వివరణాత్మకమైన చర్యలు జరుపుతారన్నారు. సమావేశం ప్రారంభంలో తల్లులకు రంగోలి పోటీలు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ వంటి వినోదాత్మక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎస్.ఎం.సి. సభ్యులు మరియు ప్రజాప్రతినిధులతో బహిరంగ సమావేశాలు జరుగుతాయన్నారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాల ప్రగతి నివేదికను చదవడంతో పాటు పాఠశాల మౌలిక వసతులు మరియు విద్యా ఫలితాల ఆధారంగా స్టార్ రేటింగ్ వివరాలను తెలియజేయడం జరుగుతుందన్నారు.


**In The Court of II nd Addl Senior Civil Judge Court at Vijayawada**

I.P.No.64/2023

Between :

K.Venkata Ramana -----Petitioner

And

1. P.Ramesh
2. S.Subramanyam
3. K.Mohan Krishna

-----Respondents

To

ప్రతివాది నెంబర్-2 :
సోమిశెట్టి సుబ్రమణ్యమ్
డోర్‌నెం.18-5-24, 3rd లైన్
యార్లగడ్డ వారి వీధి, రాజుగారి దోడ్డి
విజయవాడ (అర్బన్), ఎన్.టి.ఆర్ జిల్లా
ఆంధ్రప్రదేశ్ - 520003

పై నెంబరు దావాలోని రెస్పాండెంటు నెం.2 వారి యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోనక కాలయాపన చేయు చున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీరు 23-12-24న ఉదయం గం.10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపవలెను. లేని యెడల పై పిటీషన్ మీకు పరోక్షముగా తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

**వాయిదా తేదీ : 23-12-2024**

**(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము)**

**యస్.నారాయణరావు, సి.హెచ్.నాగరాజు**
**ఎం.శ్రీలత, ఐ.విజయదుర్గ**
**కె.నాగేంద్ర, ఈ.శైలజ**
**సిహెచ్.రవీంద్ర జోజిబాబు, కె.వెంకటేశ్వరావు**
**కె.వెంకటేష్, పి.రవికుమార్**
**సిహెచ్. అరవింద్**
**వాది తరపున అడ్వకేట్స్**
**సెల్ : 7032390383**


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188